TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

– ఎడిటర్ డెస్క్ – 94906 17666

మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 166 | గురువారం, మే 21, 2026, | పేజీలు - 08 వెల : 4/-

### 5లక్షల బీమాతో పాటు సామాన్యులకు భారీ వరాలు..

# జూన్ 2 ముహూర్తం ఫిక్స్!

హైదరాబాద్, మే 20 :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విభిన్న వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ వరాలను ప్రకటించబోతోంది. జూన్ 2న రానున్న తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని యంత్రాంగం సరికొత్త సంక్షేమ పథకాల అమలుకు సర్వం సిద్ధం చేస్తోంది. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు, సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరటనిచ్చే పలు నిర్ణయాలను ఆ రోజే అధికారికంగా వెల్లడించనున్నారు.రూ. 5లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాత్వరలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో వీటికి సంబంధించిన తుది విధివిధానాలు ఖరారు కానున్నాయి. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ధ్యేయంగా రేవంత్ ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం కింద నమోదైన లబ్ధిదారులకు రూ. 5 లక్షల బీమా సౌకర్యం లభిస్తుంది. ప్రస్తుత



బడ్జెట్‌లో ఇందుకోసం సర్కారు సుమారు రూ. 4 వేల కోట్లను ప్రత్యేకంగా కేటాయించింది.కొత్త పెన్షనర్ లు పండుగ చేసుకునే రోజుజూన్ 2వ తేదీన ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ బీమా సంస్థ 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్' అధికారుల మధ్య ఈ ప్రాజెక్టుపై అధికారిక ఒప్పందం జరగనుంది. అంతేకాదు చాలా కాలంగా సామాజిక పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ఈ ఆవిర్భావ దినోత్సవం తీపి కబురు అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా అదనంగా మరో రెండు లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జూన్ 2 నుంచే ఇందిరమ్మ రెండో విడత నిధులు ఖాతాల్లోదీనితో పాటు, సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలనుకునే నిరుపేదల కోసం ఉద్దేశించిన 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం రెండవ విడతకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. జూన్ 2 నుంచే ఈ పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లోకి గృహ నిర్మాణ ఆర్థిక సహాయ నిధులు విడుదల కానున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల చిరకాల డిమాండ్‌ను నెరవేరుస్తూ, జూన్ 2 నుండి పూర్తి స్థాయి డిజిటల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయనున్నారు.

## 20 బిలియన్ యూరోల టార్గెట్..

### ఇటలీతో మోదీ 'స్పెషల్' డీల్!



రోమ్/ న్యూఢిల్లీ, మే 20: భారత్, ఇటలీ దేశాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు సరికొత్త మైలురాయిని అందుకున్నాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలను 'స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్' (ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం) స్థాయికి పెంచుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఇటలీ రాజధాని రోమ్‌లో ఆ దేశ ప్రధాని జార్జియా మెలోనితో ప్రధాని మోదీ జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఇరు దేశాల అధినేతలు ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. భారత్–ఇటలీ సంబంధాలు ఇప్పుడు తమ పూర్తి సామర్థ్యాన్ని చాటుకునే స్థాయికి చేరుకున్నాయని ప్రధాని మోదీ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఇరు దేశాల భాగస్వామ్యానికి మరింత ఊతమిచ్చేందుకు, భవిష్యత్ కార్యాచరణకు దిక్సూచిగా నిలిచే 'భారత్–ఇటలీ జాయింట్ స్ట్రాటజిక్ యాక్షన్ ప్లాన్ 2025–2029'ను ప్రధాని మోదీ ప్రకటించారు. ఒక నిర్దేశిత కాలపరిమితిలో ఈ ప్రణాళికను అమలు చేస్తూ ఆయన స్పష్టం చేశారు.

## నిర్మలా సీతారామన్‌తో భేటీ..

### తెలంగాణకు అదనపు ఆర్థిక సాయం కోరిన భట్టి



న్యూఢిల్లీ, మే 20: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం ముగిసింది. రాష్ట్ర అభివృద్ధి, విద్యా మౌలిక వసతులు, మూలధన వ్యయాలకు సంబంధించిన కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఏఎస్‌సీఐ కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న భారీ పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ఆర్థిక మంత్రికి భట్టి వివరించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ సహా విద్యా రంగంలో చేపడుతున్న భారీ పెట్టుబడులకు సంబంధించి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ఆమోదించిన విదేశీ విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ కరువు తీర్చిన విజయ్..

### తమిళనాడులో 59 ఏళ్ల తర్వాత మంత్రివర్గంలో చోటు

తమిళనాడు:తమిళనాడులో సీఎం విజయ్ పుణ్యమా అని కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చినట్లే కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలో 59 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో చోటు దక్కించుకోనుంది. గురువారం ఏర్పడనున్న క్యాబినెట్‌లో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు కల్పిస్తూ టీవీకే అధినేత, సీఎం విజయ్ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ప్రకటించారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి.విశ్వనాథన్‌లు విజయ్ మంత్రివర్గంలో చేరబోతున్నట్లు వెల్లడించారు. తమిళనాడులో కాంగ్రెస్ పార్టీకి ఇది చారిత్రక సందర్భం అని, 59 ఏళ్ల తర్వాత ప్రభుత్వంలో



చేరబోతున్నామని వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా తమ పార్టీ నుంచి మంత్రులుగా చేరనున్న ఎమ్మెల్యేలకు వేణుగోపాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. డీఎంకేతో కలిసి పోటీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ.. డీఎంకే కూటమి నుంచి బయటకు వచ్చి టీవీకేతో చేరింది. టీవీకే ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో ఏ పార్టీకీ మెజారిటీ రాలేదు. టీవీకే అత్యధికంగా 107 సీట్లు సాధించింది.అధికారం ఏర్పాటు చేసేందుకు 118 సీట్లు అవసరం. దీంతో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్, వీసీకే పార్టీలతో కలిసి కూటమిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఏఐఏడీఎంకే తిరుగుబాటు ఎమ్మెల్యేలు కూడా విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు.

## 23న క్యాబినెట్ భేటీ జరిగేదిక్కడే..

### ఈ అంశాలపైనే కీలక నిర్ణయాలు, టార్గెట్ అదే!



హైదరాబాద్, మే 20 :తెలంగాణ రాష్ట్రంలో నూతన సంక్షేమ పథకాల అమలు, పరిపాలనాపరమైన సంస్కరణలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ ఉన్నత స్థాయి క్యాబినెట్ భేటీని ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు అధికారికంగా ధ్రువీకరించాయి. నిజానికి ఈ మంత్రిమండలి సమావేశాన్ని తొలుత మే 21వ తేదీన జరపాలని భావించి, అందుకు సంబంధించిన జీవోను కూడా ప్రభుత్వం జారీ చేసింది.మే 23న క్యాబినెట్ భేటీ యాదాద్రిలో అని ప్రచారంఅదే రోజున అత్యంత పవిత్రమైన 'సరస్వతి అంత్య పుష్కరాలు' ప్రారంభం కానుండటంతో, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ సమావేశాన్ని మే 23వ తేదీకి మార్చింది. మే 23న ముఖ్యమంత్రి యాదగిరిగుట్ట ప్రాంతంలో పలు ప్రగతి పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉండటంతో, క్యాబినెట్ భేటీని కూడా అక్కడే నిర్వహిస్తారనే ప్రచారం జరిగింది.క్యాబినెట్ భేటీ సచివాలయంలోనే.. మెయిన్ ఫోకస్ దానిపైనేఈ ప్రచారాన్ని తోసిపుచ్చిన సచివాలయ వర్గాలు, ఈ కీలక సమావేశం యథావిధిగా హైదరాబాద్‌లోని సచివాలయంలోనే జరుగుతుందని స్పష్టం చేశాయి.

# కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేశాం

### బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, మే 20 : బీజేపీ కార్యకర్తల కమిట్‌మెంట్, క్రమశిక్షణపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారని తెలిపారు. కమిట్‌మెంట్‌తో పార్టీ కోసం అంకితభావంతో కష్టపడతారని చెప్పుకొచ్చారు.

నేను కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తను..ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. చనిపోయిన తర్వాత కూడా బీజేపీ జెండా కప్పాలని కోరుకునే కార్యకర్తలు తమ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. తాను కూడా కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తనని చెప్పుకొచ్చారు. తన కన్న



కొడుకుని కూడా విచారణకు సహకరించాలని స్వయంగా పోలీసులకు అప్పగించానని ప్రస్తావించారు. చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించానని తెలిపారు. కొత్త పార్టీ వస్తుందనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాల కోసం పనిచేస్తారని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని తేల్చిచెప్పారు. తమ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని కొనియాడారు.కుటుంబ పాలనను తిరస్కరించారు..ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కేసీఆర్ ఏమైనా మాట్లాడొచ్చని.. కానీ తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనను తిరస్కరించారని విమర్శిఒచారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, కుటుంబ పాలనను తామే అంతం చేశామని అన్నారు. ఆయన కుటుంబ పాలన, గడీల రాజకీయాలను బద్దలు కొట్టామని చెప్పుకొచ్చారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాడుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# కూటమి రాజ్యసభ అభ్యర్థుల ఖరారు

### బీజేపీ, జనసేన నుంచి అనూహ్యంగా..

అమరావతి:ఏపీ నుంచి కూటమి రాజ్యసభ అభ్యర్థులు దాదాపు ఖరారయ్యారు. రాజ్యసభకు ప్రస్తుతం ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వారిలో నలుగురు పదవీ విరమణ చేయనున్నారు. ఈ నలుగురి స్థానంలో కూటమి పార్టీల నుంచి నలుగురు ఎంపిక కానున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. సామాజిక – ప్రాంతీయ లెక్కల ఆధారంగా వీరి పైన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. బీజేపీ ఇప్పటికే తమ అభ్యర్థి విషం పై భాగస్వామ్య పక్షాలకు స్పష్టత ఇచ్చినట్లు సమాచారం.ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక పైన కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వైసీపీ సభ్యులుగా ఉన్న పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీతో పాటు సానా



సతీష్ పదవీ కాలం వచ్చే నెలతో ముగుస్తోంది. కూటమిలోని మూడు పార్టీలు ఈ నాలుగు సీట్ల పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా టీడీపీకి రెండు, జనసేన – బీజేపీకి చెరో సీటు కేటాయించనున్నారు. ఇప్పటికే ఆశావాహులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాం ు.కాగా.. టీడీపీ – జనసేన నుంచి దక్కే మూడు స్థానాల్లో సామాజిక సమీకరణాలు కీలకంగా మారను న్నాయి. అందులో భాగంగా సిట్టింగ్ ఎంపీ సానా సతీశ్ కు రెన్యువల్ చేయటం ఖాయంగా కనిపిస్తోంది. బీసీ, ఎస్సీ వర్గాల్లో ఒకరికి అవకాశం దక్కొచ్చని భావిస్తున్నారు. టీడీపీ నుంచి రాజ్యసభ స్థానం ఆశిస్తున్నవారిలో భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ.. ఎస్సీ వర్గం నుంచి అవకాశం కల్పిస్తే తన పేరు పరిశీలించాలని సీనియర్ నాయకుడు వర్ల రామయ్య పేరు వినిపిస్తోంది.

## నిత్య విద్యార్థి సీతక్క..

### మరో కోర్సు ఎంట్రన్స్ రాసిన మంత్రి!



హైదరాబాద్, మే 20 :తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క చదువుపై తనకున్న అంకితభావాన్ని మరోసారి చాటుకు న్నారు. వయస్సుతో గానీ, అనుభవిస్తున్న ఉన్నత అధికార హోదాతో గానీ సంబంధం లేకుండా నిరంతర విద్యార్థిగా సాగవచ్చని ఆమె నిరూపించారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ పీజీఎల్‌సెట్ ప్రవేశ పరీక్షకు ఆమె స్వయంగా హాజరయ్యారు.కాన్‌స్టిట్యూషనల్ లా కోర్సు కోసం ఎంట్రన్స్ రాసిన మంత్రి సీతక్కహైదరాబాద్ మౌలాలీలోని ఒక పరీక్షా కేంద్రంలో ఆమె ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షను రాశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో 'కాన్‌స్టిట్యూషనల్ లా' రాజ్యాంగ చట్టం విభాగంలో ఎల్ఎల్ఎమ్ కోర్సును చేయటం కోసం సీతక్క ఈ పరీక్ష రాశారు. సాధారణంగా రాజకీయాల్లో బిజీగా ఉండే నేతలు, అందులోనూ మూడు శాఖలు నిర్వహిస్తున్న సీతక్క చదువువిషయంలో చూపించే శ్రద్ధ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది.గతంలోనే ఎల్ఎల్ బీ, ఎల్ఎల్ఎం, పీహెచ్డీ పూర్తి చేశారు.

# "జీఎస్సార్ 220, 817 జీవోలను ఉపసంహరించుకోవాలి"



●భద్రాచలంలో కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్..

●బారి బైక్ ర్యాలీ..

**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:** ఏఐఓసిడి – టిటిసిడిఏ పిలుపు మేరకు ఈ రోజు నిర్వహించిన 24 గంటల దేశవ్యాప్త బంద్ భద్రాచలం డివిజన్‌లో విజయవంతమైంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఎస్సార్ 220 (జిఎస్ఆర్ 220), జిఎస్సార్ 817 (జిఎస్ఆర్ 817) చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులను పూర్తిగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. అయితే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యవసర వైద్య సేవలకు (ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్) మాత్రం ఈ బంద్ నుండి మినహాయింపు ఇచ్చారు. ఈ బందలో భాగంగా భద్రాచలం టూరిజం హోటల్ ప్రాంగణం నుండి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద మెడికల్ షాపుల నిర్వాహకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం, సిఐటియు (సిఐటియు) నాయకులు పూర్తి సంఘీభావం ప్రకటించారు.

టూరిజం హోటల్ వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీలో సిపిఎం సీనియర్ నాయకులు బాల నరసా రెడ్డి, సిఐటియు జిల్లా కన్వీనర్ ఏ.జె. రమేష్, సిఐటియు కన్వీనర్ బండారు శరత్ పాల్గొని ప్రసంగించారు. కెమి స్ట న్యాయమైన పోరాటానికి తాము అండగా ఉంటామని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసేలా ఉన్న జీవోలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కెమిస్ట్స్‌తో పాటు డివిజన్ పరిధిలోని దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్ మండలాలకు చెందిన కెమిస్టు, ఫార్మసిస్టు మరియు అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్ర దం చేశారు..

# సమ్మక్క సారలమ్మ మేడారమును ప్రత్యేక మండలముగా ఏర్పాటు చేయాలి



నేషనల్ హ్యూమన్ రైట్స్ వుమెన్ ఠ చైల్డ్ ప్రొ టెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు గొంది లక్ష్మణ మూర్తి

**ములుగు జిల్లా (ప్రతినిధి ) నమస్తే భారత్** తాడ్వాయి మండలముని రెండుగా విభజన చేసి మేడారం ప్రాంతం, కటాపూరమును ప్రత్యేక మండలముగా ఏర్పాటు చేయాలి అని నేషనల్ హ్యూమన్ రైట్స్ వుమెన్ ఠ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు గొంది లక్ష్మణమూర్తి డిమాండ్ చేశారు. మేడారం మండలముగా ఏర్పాటు చేసినట్లు అయితే మేడారం చుట్టు ప్రక్కల ఉన్న సుమారుగా 25 గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వం కార్యాలయములు అందుబాటులోకి వస్తాయి అని ప్రతి చిన్న పనికి తాడ్వాయి వరకు 25 కిలోమీటర్లు వెళ్లి రావడం దూరం ధర వ్యయం అవుతుంది అని మేడారం మండలం మీద తెరాస బీజేపీ పార్టీలలో పని చేసే నాయకులు అభిప్రాయాలు చెప్పాలి అని మేడారం మండలముకు ఎవడైనా అడ్డు వస్తే తొక్కుకుంట వెళ్తాము అని, మేడారం ప్రాంతంకు తీవ్రంగా అన్యాయం చేస్తుంది అని అన్ని పదవులు తాడ్వాయి ప్రాంతంకు ఇచ్చి మేడారం ప్రాంతంని చిన్న చూపు చూస్తుంటే ఊరుకోం అని సరి చేసుకోవాలి మేడారంలో బ్యాంకు, కాలేజీ, పెద్ద హాస్పిటల్, రైతు సహకార సొసైటీ, బస్సు డిపో, ఏర్పాటు చేయాలి అని అన్నారు.

## ములుగు జిల్లాలో లంబాడిలు ఏకం కావాలి అసెంబ్లీ ఎన్నికలలో గెలువాలి
## ములుగు జిల్లాలో లంబాడి లను ఏకం చేస్తా అసెంబ్లీ ఎన్నికలలో జెండా ఎగురవేస్తాం

**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** ఏజెన్సీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు లంబాడిల నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారు అని దేవా నాయక్ తెలిపారు ఏజెన్సీ గ్రామాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు తమ భూములకు పొడు భూములకు పట్టాలివ్వకుండ కొన్ని అతీతశక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో గోసపెడుతూన్నారు అని ఆవేదన చెందుతున్నారు వారిని లంబాడీలు మాత్రమే రక్షిస్తారు అని ఎదురు చూస్తున్నారు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజల మనసులను అర్థం చేసుకోవాల్సిన బాధ్యత లంబాడిలదే తమ ప్రాంతాల్లో తాము బానిసలుగా ఆశక్తులుగా జీవిస్తున్నామని ఆశక్తతను వ్యక్తం చేస్తున్నారు వారి గోసను అర్థం చేసుకుని వారికి ధైర్యాన్ని ఇవ్వాలని అది లంబాడీల ద్వారానే సాధ్యమౌతుందని దేవా నాయక్ తెలిపారు అందుకే లంబాడీలు ఏకంకావాలి బీసీ ఎస్సీ ఓసి మైనారిటీలు సహకారం తప్పక లభిస్తుందని దేవా నాయక్ విశ్వాసం ప్రకటించారుఏజెన్సీలో జరుగుచున్న దళితుల మైనార్టీల అగ్రకుల బీసీల పోరాటాలే ఇందుకు కారణం అని దేవా నాయక్ తెలిపారు.



## జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు నూతన మార్గదర్శకాలుపత్రికల సర్క్యులేషన్, ఛానెళ్ల ప్రసార విస్తృతి,
## వార్తా సంస్థల ఆదాయం ఆధారంగా జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీ

**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** నూతన మార్గదర్శకాలు వెలువడ్డాయి.

అత్యధిక సర్క్యులే షన్ గల దినపత్రికలకు ప్రాధాన్యం ఇస్తూనే ము న్సిపల్ కార్పొరేషన్లలోని క్రైమ్ రిపోర్టర్లకు, పర్యాటక కేంద్రాలతో పాటు నల్లమల లాంటి మారుమూల అటవీ ప్రాంతాల సమాచారమిచ్చే వారికి అదనపు కార్డులు కేటాయించారు.



టీవీ ఛానెళ్లకు కవరేజీని బట్టి కోటా నిర్ణయించగా, వేగంగా ఎదుగుతున్న డిజిటల్ మీడియాకు మాత్రం రాష్ట్రస్థాయిలో కేవలం పది కారులనే పరిమితం చేశారు.

ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మాధ్య మాలతో పాటు పక్ష, మాస పత్రికలకూ ప్రాతినిధ్యం కల్పిస్తూ క్షేత్రస్థాయి రిపోర్టర్లకు సరైన గుర్తింపు దక్కేలా ఈ తాజా కేటాయింపుల స్వరూపా న్ని ఖరారు చేశారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నమస్తే భారత్** :–మరిపెడ మహబూబాబాద్ జిల్లా మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ (ఫ్యాక్స్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలు ప్రస్తుతం నిల్వ ఉన్న వివరాలు మిల్లులకు గోదాములకు పంపిన ధాన్యం వివరాల ఇన్వార్డ్ అవుట్ వార్డు రిజిస్టర్ ను, ట్యాబెట్ ఎంట్రీ, మాస్టర్ రైతులు , వాహనాల వివరాలను. అడిగి. తెలుసుకున్నారు. ఇప్పటికే మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల లో ప్రత్యేక అధికారులు, తహసీల్దారులను నియమించడం జరిగిందని వారి పర్యవేక్షణలో ప్రతి ఒక్కరు ఒక కేంద్రానికి నిబద్ధత కలిగిన అధికారిని నియమించి ప్రతినిత్యం కొనుగోలు రవాణా విషయాలలో వేగంగా పనిచేస్తూ లక్ష్యాలను చేరుకునే దిశగా ఉన్నారని అదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. రైతులకు ఇబ్బంది కలిగే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉండాలని, గన్నీ సంచులు, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని, లోడింగ్ అన్లోడింగ్‌లో వేగం పెంచాలని, సాధ్యమైనంత త్వరగా స్థానిక వాహనాలను హమాలీలను సమకూర్చుకొని ధాన్యాన్ని తరలించాలన్నారు. జిల్లాలో సరిపడంతా ప్రదేశాలు మిల్లులు, గోదాములలో ఉందని లారీ కాంట్రాక్టర్స్ ఆ దిశగా తరలించాలని సూచించారు, కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన రాజు, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, పౌరసరఫరాల శాఖ అధికారి రమేష్, డిస్టిక్ మేనేజర్ నరసింహారావు, సిరోలు, మరిపెడ మండల తహసిల్దార్ కృష్ణవేణి, పున్నం చందర్, తదితరులు పాల్గొన్నారు.



# స్పాట్ హ్యూమన్ రైట్స్ & యాంటీ కరప్షన్
# అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఐనాల పరశురాములు



**నమస్తే భారత్ :**–మరిపెడ స్పాట్ హ్యూమన్ రైట్స్ ఠ యాంటీ కరప్షన్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఐనాల పరశురాములును నియమించినట్లు సంస్థ జాతీయ చైర్మెన్ ఎం వీరస్వామి తెలిపారు. ఐనాల పరశురాములు గత 25 సంవత్సరాలుగా ఎన్నో రాజకీయ,సామాజిక, సమానత్వ, చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ఎన్నో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పదవులలో పనిచేసి శక్తివంచన లేకుండా కృషి చేసిన సందర్భంగా ఆయనను ఈ పదవిలో నియమించారు. ఈసందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన రాష్ట్ర వైస్ చైర్మన్ ఐనాల పరశురాములు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ, అందరినీ కలుపుకొని సంస్థ నిర్మాణానికి, అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసానని, నాపై నమ్మకంతో నన్ను స్టేట్ వైస్ చైర్మన్ గా నియమించిన ఫౌండర్ చైర్మన్ బి వీరన్న కి, ఆర్గనేషన్ వైస్ చైర్మన్ పి రామారావు కి, ముఖ్యంగా నేషనల్ చైర్మెన్ మద్దిరాల వీరస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్ని ప్రమాదంలో దద్దమైన ఈతవనం...



సంఘటన స్థలాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మండలం సంగెం కల్లూరు గ్రామాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఈత చెట్టు దగ్ధమయ్యాయి ఇట్టి ఈత వనాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కొంతం రాజం స్థానిక నాయకులు ముంజ రాజా గౌడ్ గౌడ సంఘ నేతలతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వల్ల ఈత వనం దగ్ధమవడం చాలా బాధాకరమైన విషయమని ఇట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల నాయకులు గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.ం

## ఆల్ ఇండియా మెడికల్ షాప్స్ బంద్‌కు మద్దతుగా నిర్వహించిన మెడికల్ షాపుల
## బంద్‌కు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ పూర్తి మద్దతు

**నమస్తే భారత్ :**–మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండల కేంద్రంలో ఆల్ ఇండియా మెడికల్ షాప్స్ బంద్‌కు మద్దతుగా నిర్వహించిన మెడికల్ షాపుల బంద్‌కు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా చిన్న మరియు మధ్య తరహా మెడికల్ షాపుల యజమానులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు షాపుల కిరాయిలు, విద్యుత్ బిల్లులు, ఉద్యోగుల జీతాలు, మెడిసిన్స్ కొనుగోలు ఖర్చులు రోజు రోజుకు పెరుగుతుండగా. మరోవైపు కార్పొరేట్ మెడికల్ షాపులు భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తూ చిన్న మెడికల్ షాపుల వ్యాపారాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు. ప్రత్యేకంగా ఆన్‌లైన్ మెడిసిన్స్ డోర్ డెలివరీ విధానం కారణంగా గ్రామీణ, అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో చిన్న మెడికల్ షాపులు తీవ్ర నష్టాల్లోకి వెళ్లిపోతున్నాయని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు కోట్ల రూపాయల పెట్టుబడులతో మార్కెట్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటూ చిన్న వ్యాపారులను పూర్తిగా నిర్వీర్యం చేసే పరిస్థితి తీసుకొస్తున్నాయని విమర్శించారు. సాధారణ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే చిన్న మెడికల్ షాపులే అత్యవసర సమయాల్లో సేవలు అందిస్తున్నాయని, అలాంటి షాపులను ప్రభుత్వం రక్షించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. ఆన్‌లైన్ మెడిసిన్ విక్రయాలపై కఠిన నియంత్రణలు విధించాలని, చిన్న మెడికల్ షాపులకు రక్షణ కల్పించే విధానాలు తీసుకురావాలని, కార్పొరేట్ మెడికల్ చైన్ల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# వడగాలులతో అప్రమత్తంగా ఉండాలి



●జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వర్ణకుమారి

●ఉదయం 10 తర్వాత బయటకు రావొద్దు

●ప్రజలకు వైద్యశాఖ హెచ్చరికలు

**ఆదిబట్ల, మే 20** : జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూచించింది. కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉదయం 10 గంటల తర్వాత నుంచే ఎండలు భగ్గుమంటున్నాయని, వడగాలుల ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశముందని హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే వడదెబ్బకు గురై ఆసుపత్రిపాలు కావాల్సి రావచ్చని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేసవిలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజుకు కనీసం 4 నుంచి 5 లీటర్ల నీరు తాగాలని సూచించారు. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం, పరిశుభ్రత పాటించడం, రెండు పూటలా స్నానం చేయడం మంచిదన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకూడదని వైద్యశాఖ హెచ్చరించింది. బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ, స్కార్ఫ్ వాడాలని, వెంట తాగునీరు బాటిల్ తీసుకెళ్లాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడలోకి తీసుకెళ్లి చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని తెలిపారు. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అపస్మారక స్థితిలో ఉంటే నీరు తాగించరాదని స్పష్టం చేశారు. వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. మద్యం సేవించడం, రోడ్లపై లభించే రంగు పానీయాలు తాగడం, నలుపు రంగు మరియు మందమైన దుస్తులు ధరించడం మానుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరో 15 రోజుల పాటు ఎండలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు.

# ఉత్తమ డిఫెండర్ అవార్డు గ్రహీత గుర్రాల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఘన సత్కారం



**దుబ్బాక, నమస్తే భారత్** :దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్, దుబ్బాక సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ శ్రీ గుర్రాల శ్రీనివాస్ గారు అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో "ఉత్తమ డిఫెండర్" అవార్డును అందుకోవడం పట్ల గౌరవ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు గుర్రాల శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో దుబ్బాక ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డు రావడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజాసేవ, మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక బాధ్యతల పట్ల అంకితభావంతో పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చు కున్న గుర్రాల శ్రీనివాస్ మరిన్ని ఉన్నత అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గుర్రాల శ్రీని వాస్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ప్రోత్సహిస్తున్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం మరింత కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో దుబ్బాక ప్రాంతానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సర్పంచ్‌లు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల వాహనాల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : రవాణా శాఖ





**హైదరాబాద్ :** రాష్ట్రంలో పాఠశాలలు విద్యాసంస్థలు పునఃప్రారంభం కానున్న నేప థ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్ప నిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉం డాలని స్పష్టం చేశారు.ఫిట్‌నెస్ లేని వాహ నాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కిం చుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమా ణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అను మతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుం టామన్నారు. డ్రైవర్లకుడ్రైవింగ్ లైసెన్స్ , అను భవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్సిటింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు.

# కేసులో ఆధారాలు మాయం చేసిన బండి భగీరథ్.. మరో సెక్షన్ పెట్టిన పోలీసులు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోక్సో కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను నిం దితుడు బండి భగీరథ్ మాయం చేసినట్లుగా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో ఎవిడెన్స్ మాయం చేసిన నేరం కింద సెక్షన్ 238ను జోడించినట్లు సమాచారం.బండి భగీ రథ్ పరారీలో ఉన్నప్పుడు ఆధారాలు మాయం చేసి, పథకం ప్రకారమే పోలీసులకు చిక్కాడని ఒక ఉన్నతాధికారి వెల్లడించారు. విచారణ సమయంలో పోలీసులకు ఖాళీ ఫోన్ మాత్రమే ఇచ్చాడని.. సిమ్ కార్డు ఎక్కడ అని ప్రశ్నిస్తే.. ఎక్కడో పెట్టి మరిచిపోయానని సమా ధానమిచ్చాడు. దీంతో కేసులో ఆధారాలు మాయం చేసిన నేరం కింద సెక్షన్ 238ను పోలీసులు జోడించారు.కాగా, బండి భగీరథ్ వాడిన అత్యాధునిక ఐఫోన్‌లోని డాటాను, కీలక వీడియోలను డిలీట్ చేసినట్టు పోలీసులు గుర్తించినట్టు తెలిసింది. అతను తన సోషల్ మీడియా అకౌంట్లను మాయం చేసినట్టు నిర్ధారించినట్టు సమాచారం. ఈ నెల 8న బండి భగీరథ్‌పై పేట్‌బషీరాబాగ్‌లో కేసు నమోదు కాగానే నిందితుడి సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. బండి భగీరథ్‌పై కేసు నమోదు నాటి నుంచి అరెస్ట్ వరకు హైడ్రామా, సాక్ష్యాల ధ్వంసానికి పాల్పడినట్టు ఇప్పటికే ఆరోపణలు రావడంతో, పోలీసులు కేసుకు సంబంధించిన కీలక సాక్ష్యాలను బయటకు తీస్తున్నట్టు సమాచారం.ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ అస్త్రాన్ని ప్రయోగించనున్నట్టు సమాచారం. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ వెంటనే అతడి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. తను వాడిన ఐఫోన్‌లోని డేటాను, కీలక వీడియోలను డిలీట్ చేయడం, సోషల్‌మీడియా అకౌంట్లను మాయంచేసి చట్టం నుంచి తప్పించుకోవచ్చని నిందితుడు భావించినట్టు పోలీసులు గుర్తించారని తెలిసింది. ఇందులో భాగంగానే ఫోన్‌ను పలుమార్లు ఫార్మాట్ చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. కానీ నిందితుడు ఎంత తెలివిగా సాక్ష్యాలను తారుమారు చేసినా అంతకంటే వంద రెట్లు పవర్‌ఫుల్ టెక్నాలజీతో పోలీసులు ఉచ్చు బిగించేందుకు సన్నాహాలు ఇప్పటికే మొదలు పెట్టినట్టు తెలిసింది. ఈ కేసులో కీలక సాక్ష్యాలు సేకరించేందుకు పోలీసులకు నిందితుడి ఫోన్ కీలకంగా మారింది.




ఐఫోన్ స్విచ్ఛాఫ్‌తో!పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ ఫోన్ స్విచ్ఛాఫ్ కావడానికి ముందు ఎక్కడున్నాడు? ఎవరితో మాట్లాడాడు? చట్టం నుంచి అతనికి ఆశ్రయం కల్పించింది ఎవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు సమాచారం. ఆ వివరాల కోసం సెల్‌టవర్ మ్యాపింగ్, కాల్‌డాటా రికార్డులను పోలీసులు సేకరిస్తున్నట్టు తెలిసింది. సాక్ష్యాలను నాశనం చేయడంలో నిందితుడికి సహకరించిన తెరవెనుక సూత్రధారులను కూడా ఈ మ్యాపింగ్ ద్వారా వెలుగులోకి తెచ్చేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది.డిలీట్ అయిన డాటా రిట్రీవ్! ఐఫోన్‌లో సెక్యూరిటీ ఫీచర్లు అత్యంత కఠినంగా ఉంటాయి. అందుకే నిందితులు ఐఫోన్‌లో డాటాను డిలీట్ చేస్తే పోలీసులు ఏమి చేయరనే ధీమాలో ఉంటారని పోలీసులు చెప్తున్నారు, కానీ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిపుణుల వద్ద అత్యంత ఆధునిక సాఫ్ట్‌వేర్లు అందుబాటులో ఉండటంతో వివిధమార్గాల ద్వారా డిలీట్ అయిన డాటాను రిట్రీవ్ చేసేందుకు అవకాశాలున్నాయని పోలీస్ వర్గాలు చెప్తున్నాయి. అడ్వాన్స్‌డ్ ఫోరెన్సిక్ టూల్స్‌తో సెలిబ్రైట్ వంటి అంతర్జాతీయ స్థాయిలో ఫోరెన్సిక్ సాఫ్ట్‌వేర్‌లు, ఐఫోన్‌లోని నంద ఫ్లాస్ మెమొరీ నుంచి డిలీట్ అయిన డాటాలోని చాటింగ్, వీడియోలు, ఫొటోలను రికవరీ చేసేందుకు తగిన మార్గాలున్నాయని పోలీసులు ధీమాతో ఉన్నారు.ఐఫోన్‌లోని అంతర్గత మెమొరీని నిందితుడు పూర్తిగా ఫ్యాక్టరీ రీసెట్ చేసినా పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తేలేదని, ఐక్లౌడ్‌లో బ్యాకప్ నుంచి కూడా డాటాను తిరిగి తీయొచ్చని చెప్తున్నారు. అవసరమైతే నిందితుడి క్లౌడ్ అకౌంట్ యాక్సెస్ కోసం కోర్టు ద్వారా యాపిల్ సంస్థను సంప్రదించేందుకూ సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఐక్లౌడ్ సర్వర్ల పేర్కొంటున్నారు.

# వెంటనే ఇలా చేయండి.. హైదరాబాద్‌లో పార్కింగ్, ఫుట్‌పాత్‌లపై హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌తోపాటు తెలంగాణలో ట్రాఫిక్, అస్తవ్యస్థమైన పార్కింగ్, నడకదారులు లేకపో వడం, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించాలని, ఫుట్‌పాత్‌లను పునఃనిర్మించాలని ఆదేశించింది. ఈ సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను జూన్ 9కి వాయిదా వేసింది తెలంగాణ హైకోర్టు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ హైకోర్టు హైదరాబాద్‌లో ఫుట్‌పాత్‌లు, పేవ్‌మెంట్‌లపై ఆక్రమణల తొలగింపుపై కీలక ఆదేశాలు జారీ చేసింది. వెంటనే ఆక్రమణల్ని తొలగించాలని జీహెచ్‌ఎంసీతోపాటు ట్రాఫిక్ పోలీస్ అధికారుల్ని ఆదేశించింది. ఫుట్‌పాత్‌లు, పేవ్‌మెంట్‌లపై ఒకసారి ఆక్రమణల్ని తొలగించిన తర్వాత మళ్లీ ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. హైదరాబాద్‌తో పాటు పలు పట్టణాల్లో రోడ్లపై




సీనియర్ సిటిజన్స్ నడిచి వెళ్లే పరిస్థితి లేకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పెరిగిన ట్రాఫిక్, సరైన పార్కింగ్ వ్యవస్థ లేకపోవడం, నడకదారులు లేకపోవడం, ఆక్ర మణల కారణంగానే ఇలా జరుగుతోందని అభిప్రాయపడింది. ఈ ఆక్రమణలో తొలగింపు చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించింది.. తదుపరి విచారణను జూన్ 9కి వాయిదా వేసింది.హైదరాబాద్ సహా పలు పట్టణాల్లో రోడ్లు సరిగా లేవని, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల్ని తొలగించేలా ఆదేశించాలని హైదరాబాద్‌కు చెందిన సీనియర్ సిటిజన్ సురేందర్‌తో పాటుగా మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించగా విచారణ జరిగింది. పట్టణాల్లో రోడ్లు సరిగా లేవని, పేవ్‌మెంట్‌లు చెత్తతో నిండిపోయయాని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారు. హైదరాబాద్ సహా పట్టణాల్లోఫుట్‌పాత్‌లను ఆక్రమించడం, రోడ్డు పక్కన అక్రమంగా కార్లు నిలపడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రోడ్లను శుభ్రంగా ఉంచి, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల్ని తొలగించేలా ఆదేశించాలని కోర్టును కోరారు. సుప్రీం కోర్టు కూడా ఫుట్‌పాత్‌లు జనాల కోసం మాత్రమేనని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అనధికారిక షాపుల్ని తొలగించి.. ఫుట్‌పాత్‌ల నిర్వహణపై మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రానికి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు.హైకోర్టు గత ఫిబ్రవరిలో ఇచ్చిన ఉత్తర్వులతో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపునకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు జీహెచ్‌ఎంసీ తరఫు లాయర్ కోర్టుకు తెలిపారు. జీహెచ్ఎంసీతో పాటుగా ట్రాఫిక్ పోలీసులు, ఇతర ప్రభుత్వ విభాగాలు కలిసి ఆక్రమణలు తొలగిస్తున్నట్లు కోర్టుకు వివరించారు. ఇరువురి వాదనలను విన్న తర్వాత ఆక్రమణల తొలగింపు చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది. పార్కింగ్ విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసు జాయింట్ కమిషనర్‌కు, ఆదేశాలు జారీ చేసింది.


# అత్తాపూర్‌లో యువతి కిడ్నాప్.. సినిమా స్టైల్‌లో పోలీసుల చేజ్!



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో అర్ధరాత్రి యువతి కిడ్నాప్ కలకలం రేపింది. మహీంద్రా థార్ కారులో వచ్చిన నలుగురు యువకులు ఓ యువతిని బలవంతంగా ఎక్కించుకునే ప్రయత్నం చేశారు. వారి నుంచి తప్పించుకునేందుకు మొదట యువతి జాయ్ ఆస్పత్రిలోకి పరిగెత్తింది. కానీ లాభం లేకుండాపోయింది. యువకులు ఆమెను పట్టుకుని బెదిరించి కారులో ఎక్కించుకుని వెళ్లిపోయారు.ఇది గమనించిన స్థానికులు వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కారును వెంబడించే ప్రయత్నం చేశారు. అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు పోలీసులు కారును చేజ్ చేశారు. కానీ పోలీసుల కళ్లుగప్పి కిడ్నాపర్లు పారిపోయారు.

# మైనర్ అమ్మాయిని సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్న కానిస్టేబుల్

**హైదరాబాద్ :** చట్టాన్ని రక్షించాల్సిన ఓ పోలీస్ కానిస్టేబుల్‌నే దాన్ని ఉల్లంఘించాడు. బాల్య వివాహాలు నేరమని తెలిసి కూడా ఓ మైనర్ అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.
సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన నాయిని అనిల్ కుమార్ గౌడ్ భువనగిరిలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 9వ తేదీన అనంతగిరి మండలానికి చెందిన ఓ బాలికను రహస్యంగా వివాహం చేసుకున్నాడు. బాల్య వివాహాలు చేసుకోవడం నేరమని తెలిసి కూడా ఓ కానిస్టేబుల్ మైనర్‌ను వివాహం చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. దీంతో వారు



ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) అధికారులు హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుడు అనిల్ కుమార్ గౌడ్‌పై బాల్య వివాహాల నిరోధక చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# అత్తాపూర్ కిడ్నాప్ కేసులో బిగ్ ట్విస్ట్.. పోలీసులను ముప్పు తిప్పలు పెట్టిన యువతి.. చివరికి..

**హైదరాబాద్ :** అత్తాపూర్ యువతి కిడ్నాప్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అర్ధరాత్రి నగర ంలో సినిమా రేంజ్‌లో యువతిని కారులోకి ఎక్కించుకుని వెళ్తున్న నిందితులను పట్టుకునేందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేయగా.. వారి నుంచి తప్పించుకోవడం తీవ్ర సంచలనం రేపింది. ఈ క్రమంలోనే రం గంలోకి దిగిన పోలీసులు.. విచారణ చేపట్టి, ఆ యువతి వివరాలను సేకరించి ఆమె ఇం టికి వెళ్లగా.. యువతి అక్కడే ఉండటం చూసి అవాక్కయ్యారు. హైదరాబాద్‌లో పెను సంచలనం రేపిన యువతి కిడ్నాప్ కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసులను ముప్పు తిప్పలు పెట్టిన ఈ కేసులో.. యువతి



తన ఇంట్లోనే సేఫ్‌గా ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. యువతి ఫోన్ నంబర్ ఆధారంగా ఆమె ఆచూకీని కనుగొన్న పోలీసులు.. ఆమె ఇంట్లోనే ఉన్నట్లు గుర్తించారు. అర్ధరాత్రి అత్తాపూర్‌లో యువతి కిడ్నాప్ కావడం పెను సంచనలం రేపింది. థార్ కారులో వచ్చిన యువకులు.. అంతా చూస్తుండగానే.. బలవంతంగా యువతిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. పోలీసులు రంగంలోకి ఆ కారును ఛేజ్ చేసేందుకు ప్రయత్నాలు చేసినా సినిమా రేంజ్‌లో తప్పించుకుని పారిపో యారు. తాజాగా ఆ యువతి ఇంట్లోనే దొరకడంతో పోలీసులకు రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అత్తాపూర్‌లో రాత్రి కిడ్నాప్ అయిన యువతి.. మలక్‌పేట్‌లోని తన ఇంట్లోనే సురక్షితంగా ఉండటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అత్తాపూర్‌లోని జోయ్ ఆస్పత్రి వద్ద యువతి కిడ్నాప్ అయింది. థార్ కారులో వచ్చిన కొంతమంది వ్యక్తులు.. ఆ యువతిని బలవంతంగా కారులోకి ఎక్కించుకుని కిడ్నాప్ చేశారు. ఈ నేపథ్యంలోనే స్థానికుల ఫిర్యాదుతో క్షణాల్లో పోలీసులు రంగంలోకి దిగారు. ఆ థార్ కారును వెంబడించగా.. సినిమా స్టైల్‌లో పోలీసుల కళ్లు గప్పి వారు పరారయ్యారు. అయితే ఆ థార్ కారుకు నంబర్ ప్లేట్ లేకపోవడంతో వారిని గుర్తించడం పోలీసులకు కష్టంగా మారింది.ఈ క్రమంలోనే ఆ యువతి వివరాలను పోలీసులు సేకరించారు. జోయ్ ఆస్పత్రి హౌస్ కీపింగ్ సూపర్ వైజర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. ఆ దిశగా విచారణ చేపట్టారు. కిడ్నాప్ కావడానికి ముందు ఆ యువతి.. జోయ్ ఆస్పత్రి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్‌కు వెళ్లినట్లు గుర్తించారు. ఆమె అక్కడ కొన్ని వస్తువులు కొనుగోలు చేసి.. ఫోన్ పే ద్వారా పేమెంట్ చేసినట్లు తెలుసుకున్నారు. ఆ యువతి ఫోన్ ట్రేస్ చేశారు.

# ఎయిర్‌పోర్ట్ నిర్మాణ టెండర్లకు కసరత్తు

**వరంగల్:** వరంగల్ సమీపంలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) బృందం వేగంగా కసరత్తు చేస్తోంది. జూలైలో నిర్మాణ పనులు ప్రారంభించేలా అధికారులు కార్యాచరణ చేపట్టారు. అందుకోసం సాయిల్, రన్‌వే, టర్మినల్స్ టెక్నికల్ ఇన్వెస్టిగేషన్, ఎన్విరాన్‌మెంట్ టెస్టింగ్ పనులకు ఈ నెల 8న టెండర్లు ఆహ్వానించగా మంగళవారం పూర్తయ్యాయని,ఓఓఓ.యిజూస్త్రఈ నెల 21న వాటిని ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. వారం రోజుల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు, టెక్నికల్ బిడ్స్, రన్‌వే ఆప్రాన్ ఇతర పనులకు టెండర్లను ఆహ్వానించేందుకు రూపకల్పన, డీపీఆర్‌ను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.



## బీర్ బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్.. కంగుతిన్న కస్టమర్



**సిద్దిపేట జిల్లా :** ఓ మందుబాబుకు షాకింగ్ ఘటన ఎదురైంది. వేసవికాలంలో చల్లగా బీర్ తాగుతుంటే.. ఆ బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్ కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో స్థానికంగా కలకలం రేపింది.
భూంపల్లి ప్రాంతంలో నివసించే ఓ వ్యక్తి మంగళవారం నాడు వైన్స్‌కు వెళ్లి కింగ్‌ఫిషర్ బీర్ కొనుగోలు చేశాడు. అయితే బీర్ తాగడానికి చూస్తున్న టైమ్‌లో బాటిల్‌లో ఏదో తేలుతున్నట్లు కనిపించింది. దీంతో ఏంటని పరిశీలించగా అందులో కండోమ్ ప్యాకెట్ కనిపించింది. దీంతో కంగుతిన్న కస్టమర్ వెంటనే వైన్స్‌కి వెళ్లి నిలదీశాడు. కానీ వైన్స్ నిర్వాహకులు సరిగ్గా స్పందించలేదు. దీంతో బీర్ బాటిల్‌ను వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. ఇది కాస్త వైరల్‌గా మారింది.
కాగా, ఇదే వైన్స్‌లో గతంలో బీర్ కొనుగోలు చేస్తే.. అందులో నీళ్లు తప్ప ఏమీ లేదని వాపోయాడు. ఇదే ఘటనపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వైన్స్ వద్దకు చేరుకున్న ఎక్సైజ్ అధికారులు దీనిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. బీర్ బాటిల్‌లోకి ఆ ప్యాకెట్ ఎలా చెప్పారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో పట్టుపడిన హైగ్రేడ్ గంజాయి..




**హైదరాబాద్:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమా నాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు.మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. అరెస్ట్ చేశారు.

## హైదరాబాద్‌లో తుది దశకు మరో స్టీల్ బ్రిడ్జి.. జూన్ 2న ప్రారంభం, ఆ రూట్లో దశాబ్దాల ట్రాఫిక్‌కు చెక్!

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో మరో స్టీల్ బ్రిడ్జి త్వరలోనే అందుబాటులోకి రానుంది. దశా బ్దాల క్రితం ప్రతిపాదించినా.. వాయిదా పడు తూ వస్తున్న ఈ బ్రిడ్జి.. నిర్మాణం పూర్తి చేసుకోగా.. వచ్చే నెల 2వ తేదీన ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. నల్గొండ క్రాస్ రోడ్డు నుంచి.. ఓవైసీ హాస్పిటల్ వరకు నిర్మించిన ఈ స్టీల్ బ్రిడ్జితో ఆ మార్గంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పడనుం దని అధికారులు పేర్కొంటున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరా బాద్ నగరంలో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, స్కై వేలు.. అంతే వేగంగా నిర్మాణం అవుతు న్నాయి. విశ్వనగరంగా ఎదిగిన హైదరా బాద్‌లో ఉన్న కోట్ల మంది ప్రజల రాకపో కలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసేందుకు ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు.. మౌలిక వసతులు కల్పిస్తున్నాయి. ఈ నేపథ్య ంలోనే గత కొంత కాలంగా ఎన్నో ఫ్లైఓవర్లు నగరంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే ఎన్నో ఏళ్ల క్రితం ప్రతిపాదించిన స్టీల్ బ్రిడ్జి.. ఎట్టకేలకు నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటోంది. త్వరలోనే ఆ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకువచ్చి.. నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలను తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు.నిత్యం వాహనాల రద్దీతో.. తీవ్ర ట్రాఫిక్ జాం అయ్యే మలక్‌పేట



వద్ద నల్గొండ క్రాస్ రోడ్డు నుంచి కంచన్ బాగ్ వద్ద ఉన్న ఓవైసీ హాస్పిటల్ వరకు నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ స్టీల్ బ్రిడ్జిని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు రెడీ అవుతున్నాయి. మొత్తం 3.32 కిలోమీటర్ల పొడవు, ఆరు లేన్లుగా నిర్మించిన ఈ స్టీల్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి సుమారు రూ.630 కోట్ల వ్యయం అయినట్లు తెలుస్తోంది. అయితే ఈ స్టీల్ బ్రిడ్జి.. క్షేత్ర స్థాయిలో ఎన్నో అడ్డంకులను దాటు కుని.. ఎట్టకేలకు నిర్మాణం పూర్తి చేసుకోగా.. త్వరలోనే ప్రారంభానికి సిద్ధం అవుతోంది.అయితే మరీముఖ్యంగా ఐఎస్ సదన్ వద్ద ఉన్న ఒక దేవాలయం.. మరో ప్రార్థన మందిరాలపై ప్రభావం పడేలా ఈ స్టీల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారని.. స్థానికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతోపాటు చాలాసార్లు ఆందోళనలు కూడా చేశారు. వీటికి తోడు భూ సేకరణ కూడా ఎన్నో అవాంతరాల మధ్య పూర్తి అయింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. అధికారులు అధిగమిస్తూ వచ్చి.

# దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాం: మంత్రి కందుల దుర్గేశ్



**అమరావతి, మే 20 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ (ఝా ంశీబతీఱంఎ వీఱఅఱర్‌వతీ ఖుఅఎబశ్రీఖు ఱబతీస్త్రవంష్ట్ర) వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని ప్రధాని కోరారని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) ఏపీ సచివాలయం వేదికగా మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయట దేశాలకు వేళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చుయిపోతుందని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు.ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. మహారాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామన్నారని తెలిపారు. టూర్ ఆపరేటర్‌లు సర్క్యూట్‌లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు.ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉంది..బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రచ్చర్ డెవలెప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎస్‌ఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. త్రీ డేస్ ఇన్ తిరుపతి వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. ఈ క్యాంపెయిన్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సర్వీసులు వినియోగించుకుంటామని అన్నారు. ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీకి అన్నిరకాల కనెక్టివిటీలు ఉన్నాయని ప్రస్తావించారు. భద్రతా ప్రమాణాలను టూరిజంలో పెంచడానికి టాప్ ప్రయార్టీ ఇచ్చామని తెలిపారు. సర్వీసెస్ ఫెసిలిటీస్ ఇచ్చే వారి విషయంలో ఆధునికీకరిస్తున్నామని అన్నారు. రెండేళ్లతో పోలిస్తే పరిస్థితులు చాలావరకూ మెరుగయ్యాయని తెలిపారు. అన్ని స్టేక్ హోల్డర్‌లతో కలిసి స్పెషల్ ప్యాకెజీలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. పర్యటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా టూరిజం 17.75 శాతం వృద్ధి చెందిందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

# ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది: మంత్రి కొండపల్లి



**అమరావతి, మే 20 :** ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు (బుధవారం) ఏపీ ఎన్ఆర్టీ భవన్‌లో మంత్రి కొండపల్లితో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సలహా కమిటీ సమావేశమైంది. ఏపీలో అమలవుతున్న ఉత్తమ ఎన్నారై పద్ధతులు, సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం ఏపీలో తెలంగాణ కమిటీ పర్యటిస్తోంది. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమంపై ఏపీలో అమలవుతున్న పద్ధతులపై తెలంగాణ కమిటీ అధ్యయనం చేస్తోంది.క్షేత్రస్థాయిలో ప్రవాసాంధ్రులకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అత్యవసర సహాయక చర్యలను తెలంగాణ బృందం పరిశీలించింది. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికుల సమస్యలు, నకిలీ ఏజెంట్లపై ఏపీ పోలీస్ ఎన్నారై చర్చించారు.

# మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం.. కీలక విషయాలు వెల్లడించిన సోమిరెడ్డి..



**అమరావతి:** గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు.ఈ మేరకు రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి తెలిపారు. వీటిలో అండమాన్‌కు సంబంధించి తొలిసారిగా ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే తెలంగాణ తీర్మానాలు రెండు, మిగతావి ఏపీకి సంబంధించి ఉంటాయన్నారు. ఈ సందర్భంగా వైసీపీపై పలు విమర్శలు గుప్పించారు సోమిరెడ్డి. రెండేళ్లుగా ఏపీలో పౌరులందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. వైసీపీ హయాంలో అలాంటి పరిస్థితి లేదన్నారు.విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొనియాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొ న్నారు. నెల్లూరులో మహానాడు నిర్వహిం చలే కపోయామనే బాధ ఉన్నప్పటికీ.. పొదుపు చర్యల కోసం హైబ్రిడ్ విధానం తప్పలేదని ఎమ్మె ల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# వైద్య విద్యార్థుల మాస్ కాపీయింగ్.. 21 మందిపై చర్యలకు కమిటీ సిఫార్సు..




**అమరావతి:** విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో వైద్య విద్యార్థుల మాస్ కాపీయింగ్ ఘటనపై తుది నివేదికను కమిటీ సిద్ధం చేసింది. వైద్య విద్య వార్షిక పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడిన 21 మంది విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సిఫార్సు చేసింది. నివేదికను పరిశీలించిన అనంతరం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ చర్యలు తీసుకోనున్నారు.ఏప్రిల్ 2 నుంచి యూజీ మెడికల్, పీజీ మెడికల్, ఆయుష్, డెంటల్ వార్షిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కాపీ కొడుతూ పట్టుబడ్డారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, స్లిప్పుల ద్వారా మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడ్డారు. అయితే, పరీక్షల నేపథ్యంలో 28 మెడికల్, 9 డెంటల్, 7 ఆయుష్ కళాశాలల్లో 540 కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. వాటిని విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. పరీక్షల్లో కాపీ కొడుతున్న విషయాన్ని కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులు గుర్తించారు. వెంటనే ఇన్విజిలేటర్లను అప్రమత్తం చేసి కాపీయింగ్ చేస్తున్న విద్యార్థులను పట్టుకున్నారు. దీనిపై నిజనిజాలు తేల్చేందుకు కమిటీని ఏర్పాటు చేయగా.. తాజాగా 21 మందిపై చర్యలకు సిఫార్సు చేసింది.

# ప్రకాశం జిల్లాలో యువకుడి దారుణ హత్య



**ప్రకాశం జిల్లా, మే 20 :** ప్రకాశం జిల్లా మార్కాపురం పరిధిలోని యర్రగొండపాలెంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆంజనేయులు అనే యువకుడిని అత్యంత కిరాతకంగా ఓ వ్యక్తి హత్య చేశాడు. మృతదేహాన్ని ముక్కలుగా చేసి బోరుబావిలో పడేసిన ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఆంజనేయులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కూతురితో సన్నిహితంగా ఉన్నాడనే కారణంతో..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యర్రగొండపాలెం గ్రామానికి చెందిన వెంకటనారాయణ.. ఆంజనేయులు అనే యువకుడిని ముక్కలుగా చేసి బోరు బావిలో పడేశాడు. తన కూతురితో ఆంజనేయులు సన్నిహితంగా ఉంటున్నాడనే అనుమానంతో వెంకటనారాయణ ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా ఈ విషయంపై ఇరు కుటుంబాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే వివాదం చివరకు హత్యకు దారితీసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆంజనేయులు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో వెంకటనారాయణపై అనుమానం వ్యక్తమైంది .ముక్క లుగా చేసి.. బోరుబావిలో పడేసి.. ఆంజనే యులును హత్య చేసిన నారాయణ.. మృతదేహాన్ని గుర్తుపట్టకుండా ఉండేందుకు ముక్కలుగా చేసి సమీపంలోని బోరుబావిలో పడేశాడు.ఈ ఘటనతో యర్రగొండపాలెంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించి.. ఫోరెన్సిక్ నిపుణులను కూడా రంగంలోకి దింపినట్లు సమాచారం. ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు..?, ఈ ఘటనలో మరెవరైనా ప్రమేయం ఉందా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు వెంకట నారాయణను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దారుణ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితుడికి కఠిన శిక్ష విధించాలని యువకుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# మాట నిలబెట్టుకున్న టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి.. పదో తరగతి విద్యార్థులకు విమాన ప్రయాణం



**అమరావతి:** టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి.. తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. కొన్ని నెలల క్రితం పదో తరగతి పరీక్షలకు ముందు.. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను విమానంలో తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా టెన్త్ పరీక్షల్లో బాగా మార్కులు వచ్చిన విద్యార్థులను గుర్తించి.. వారిని 3 రోజుల ఢిల్లీ టూర్‌కి తీసుకెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉపరాష్ట్రపతిని కూడా కలిసే ఏర్పాట్లు చేస్తుండటం విశేషం.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి .. తన నిర్ణయాలతో తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవలె తన వద్ద పనిచేసే పీఏ పదవికి ఒక ట్రాన్స్‌జెండర్‌ను ఎంపిక చేసి.. అందరి నుంచి ప్రశంసలు పొందిన గల్లా మాధవి తాజాగా.. మరో నిర్ణయం తీసుకున్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు వచ్చి విద్యార్థులను విమానంలో ఢిల్లీకి తీసుకెళ్లి.. మళ్లీ తీసుకురానున్నారు. అయితే కొన్ని రోజుల క్రితం.. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విమానం ఎక్కిస్తానని గల్లా మాధవి.. హామీ ఇవ్వడం గమనార్హం. ఇచ్చిన మాట ప్రకారం.. వారిని విమానం ఎక్కించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టారు.తన నియోజకవర్గం పరిధిలో ఉన్న పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులు.. ఈ పరీక్షల్లో 550 మార్కుల కంటే ఎక్కువ ఎంతమంది తెచ్చుకుంటే.. వారందరినీ విమానంలో టూర్‌కు తీసుకువెళ్తానని ఆమె గతంలో మాట ఇచ్చారు. ఇక గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మొత్తం గుంటూరు అర్బన్ జిల్లాలోనే ఉంటుంది. ఈ పరిధిలో మొత్తం 8 మున్సిపల్ పాఠశాలలు ఉన్నాయి. ఆ స్కూళ్లలో చదివిన విద్యార్థుల్లో మొత్తం 39 మందికి.. ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పరీక్షల్లో 550పైగా మార్కులు వచ్చాయి.ఈ నేపథ్యంలోనే ఆ 39 మంది విద్యార్థులను గుర్తించి.. వారితో పాటు ఆ స్కూళ్లలో పనిచేసే పలువురు టీచర్లతో కలిపి మొత్తం 52 మందిని మూడు రోజుల ఢిల్లీ విహారయాత్రకు తీసుకెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వారందరిని ఇవాళ సాయంత్రం 7 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి విమానంలో తీసుకెళ్లనున్నారు. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులకు.. ఢిల్లీలోని పలు పర్యాటక ప్రాంతాలను చూపించి తీసుకురానున్నారు.అదే సమయంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో విద్యార్థులను కలిపించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే గల్లా మాధవి స్పష్టం చేశారు. ఈ టూర్‌లో భాగంగా కేంద్రమంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్.. విద్యార్థులకు, టీచర్లకు ఒక రోజు డిన్నర్ ఇవ్వనున్నారు. ఈ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన వారిని ఇలాంటి టూర్లకు తీసుకెళ్లడం వల్ల.. వారితోపాటు.. మిగిలిన విద్యార్థులు కూడా రానున్న రోజుల్లో మరింత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఈ విమాన పర్యటనను ఎమ్మెల్యే గల్లా మాధవి దంపతులు ప్లాన్ చేశారు.ఇక ఈ 3 రోజుల పర్యటనలో టెన్త్ పాసైన విద్యార్థులు, ఉపాధ్యాయులతోపాటు ఎమ్మెల్యే దంపతులు, వారి పిల్లలు కూడా పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక తమ ఎమ్మెల్యే చేస్తున్న ఈ కార్యక్రమంపై గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అటు ప్రభుత్వం, ఇటు ఎమ్మెల్యేలు ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని కొనియాడుతున్నారు.

# రేషన్ పంపిణీలో మార్పులు.. కొత్తగా సీడీబీసీ విధానం.. మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన



**అమరావతి:** ఏపీ రేషన్ పంపిణీకి సంబంధించి సరికొత్త డిజిటల్ కరెన్సీ విధానాన్ని ప్రవేశపెట్ట బోతు న్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రస్తుతం గుజరాత్‌లో ప్రయోగాత్మకంగా నడు స్తున్న సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ విధానాన్ని త్వరలో ఏపీలో ప్రవేశపెడ తామ న్నారు. ముందుగా విజయవాడ, విశాఖ పట్నంలోని రేషన్ షాపుల్లో అమలు చేస్తామ న్నారు. రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత పెరుగుతుందన్నారు. అలాగే ఈ ఏడాది నుంచి మధ్యాహ్న భోజన పథకానికి స్టీమ్డ్ రైస్ సరఫరా చేస్తామ న్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ పంపిణీకి సంబంధించి మార్పులు చేయబోతున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. రేషన్ పంపిణీ కోసం సరికొత్తగా సీబీడీసీ (సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ) విధానాన్ని అమలు చేస్తామన్నారు. ప్రస్తుతం గుజరాత్‌లోని నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా రేషన్ పంపిణీకి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారని.. త్వరలో ఏపీలోని విజయవాడ, విశాఖపట్నంలలో అమల్లోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. మంత్రి నాదెండ్ల ఢిల్లీలో కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషితోపాటు, వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శుల్ని కలిశారు.. అనంతరం ఈ ప్రకటన చేశారు. గుజరాత్ తరహాలోనే ఏపీలో కూడా రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీని సీబీడీసీ ద్వారా అందిస్తామని కేంద్ర మంత్రిని కోరామని.. ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. ఈ సీబీడీసీ విధానంలో రేషన్ తీసుకునే ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ వ్యాలెట్ ఉంటుందన్నారు.కేంద్రం రేషన్ పంపిణీకి సంబంధించి పేదలకు సబ్సిడీ రూపంలో అందిస్తున్న డబ్బుల్ని డిజిటల్ రూపాయి రూపంలో లబ్ధిదారుల అకౌంట్‌లకు జమ చేస్తోంది. రేషన్ కార్డులు ఉన్నవారికి అందించే సరుకులకు సంబంధించి అర్హులైన కుటుంబాలకు నెలవారీగా అందించే సబ్సిడీని రేషన్‌కార్డులతో లింక్ చేసిన మొబైల్‌లో డిజిటల్ వ్యాలెట్లు ఏర్పాటు చేసి.. అందులో జమ చేస్తారు. అలా జమచేసిన వాటితో రేషన్ షాపులో ఏవైనా వస్తువుల్ని కొనుగోలు చేయొచ్చు. దీని కోసం ఎలాంటి బయోమెట్రిక్ కూడా అవసరం లేదు. ప్రభుత్వం నుంచి ప్రతి నెలా వచ్చే సబ్సిడీ ఎంతో కూడా వారికి తెలిసిపోతుంది.. అటు రేషన్ డీలర్లకు మార్జిన్లు తెలిసిపోతాయి. ఈ విధాన్ని ఏపిలో కూడా అమలు చేస్తామని మంత్రి చెప్పారు.మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద అందిస్తున్న సన్న బియ్యం బదులు ఈ ఏడాది నుంచి నాణ్యమైన స్టీమ్డ్ బియ్యం అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి నాదెండ్ల. ఈ విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశామని.. ఆయన కూడా ఓకే చెప్పినట్లు తెలిపారు. అలాగే కేంద్రం రాష్ట్రం అంగీకరించిందన్నారు.

# హస్తకళాకారులకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనే లక్ష్యం: మంత్రి సవిత



**అమరావతి, మే 20:** లేపాక్షి షోరూమ్‌లు, హస్తకళా రూపాల విక్రయాలపై మంత్రి సవిత ఈరోజు(బుధవారం) సమీక్ష నిర్వహించారు. లేపాక్షి షోరూమ్‌లకు నూతన హంగులు ఇవ్వాలని మంత్రి సవిత సూచించారు. ఇప్పటికే మరమ్మతులు పూర్తి చేసిన ఢిల్లీ, కాకినాడ లేపాక్షి షోరూమ్‌లను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. త్వరలో రాజమండ్రి ఎయిర్‌పోర్టులో నూతన లేపాక్షి షోరూమ్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. హస్తకళా రూపాల అమ్మకాలను పెంచడానికి ఈ-కామర్స్ వేదికను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. నేరుగా వినియోగదారుల ఇళ్లకు డోర్ డెలివరీ సౌకర్యం కల్పించాలన్నారు. హస్తకళాకారులకు సంవత్సరంలో 365 రోజుల పాటు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జమిలీ ఎన్నికలతో దేశానికి రూ.7 లక్షల కోట్లు ఆదా.. జేపీసీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** ఏకకాలంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే ప్రయత్నాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఇప్పటికే దీనిపై బిల్లును తీసుకురాగా.. అభ్యంతరాలు వ్యక్తం కావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపింది. ఈ కమిటీ మంగళవారం నుంచి గుజరాత్‌లో పర్యటిస్తోంది. అయితే, జమిలీ ఎన్నికల నిర్వహణతో భారత ఖజానాకు భారీగా ఆదా అవుతుందని జేపీసీ ఛైర్మన్ తెలిపారు. ఇప్పటికే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఓ కమిటీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించింది.'ఒన్ నేషన్.. ఒన్ ఎలక్షన్' బిల్లుపై నియమించిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్, లోక్‌సభ ఎంపీ పీపీ చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలీ ఎన్నికలతో దాదాపు రూ.7 లక్షల కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందని, దీంతో దేశ జీడీపీలో 1.6 శాతానికిపైగా పెరుగుతుందని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... జమిలీ ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఎనిమిది మంది సభ్యుల కమిటీని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏర్పాటుచేశారని అన్నారు. 2029లో జమిలీ ఎన్నికలు జరుగుతాయనే ప్రచారం జరుగుతోన్న వేళ.. ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జేపీసీకి నివేదించడానికి ముందు 186 రోజులు పాటు సుదీర్ఘంగా ఈ కమిటీ అధ్యయనం చేసి నివేదికను సిద్ధం చేసిందన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించి, ఆ తర్వాత 100 రోజుల్లోగా పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలు కూడా నిర్వహించాలని కమిటీ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక కోసం కేంద్రంలో మోదీ ప్రభుత్వం 129 రాజ్యాంగ సవరణ బిల్లు, 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2024ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.విపక్షాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించడంతో బిల్లు అధ్యయనానికి సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఏర్పాటుచేసింది. ఈ కమిటీ సభ్యులు మంగళవారం నుంచి మూడు రోజులు గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. పి. పి. చౌదరి నేతృత్వంలోని జేపీసీ సభ్యులు, గాంధీనగర్‌లోని గిఫ్ట్ సిటీ క్లబ్‌లో ముఖ్య కార్యదర్శి ఎం. కె. దాస్, డీజీపీ డాక్టర్ కె.ఎల్.ఎన్. రావు, ఇతర సీనియర్ అధికారులతో కూడా చర్చలు జరిపారు. జేపీసీలో చైర్‌పర్సన్‌తో పాటు, లోక్‌సభకు రాజ్యసభకు సభ్యులు ఉన్నారు.

# "ప్రభుత్వానికి ఆ వివరాలు తెలియాలి": కుల గణనకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు




**న్యూఢిల్లీ :** దేశంలో అత్యంత సున్నితమైన, రాజకీయ ప్రాధాన్యత కలిగిన కుల గణన ప్రక్రియకు అత్యున్నత న్యాయస్థానం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. రాబోయే జాతీయ జనాభా గణనలో కులాల వారీగా వివరాల సేకరణను నిలిపి వేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యా ‌్యాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసింది. సామాజిక సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి చేర్చాలన్నా.. వెనుకబడిన వర్గాల స్థితిగతులను అంచనా వేయాలన్నా ఈ గణాంకాలు ప్రభుత్వానికి చట్టబద్ధంగా అవసరమని సిజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. రాబోయే జాతీయ జనాభా గణనలో 'కులాల వారీగా డేటా సేకరణ'ను మినహా యించా లంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు బుధవారం నాడు నిర్ద్వంద్వంగా కొట్టివేసింది. రాబోయే 2027 జనగణనలో కుల గణనను చేర్చడాన్ని సవాలు చేస్తూ సుధాకర్ గుమ్ముల అనే వ్యక్తి వ్యక్తిగతంగా దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచో లితో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌ను తిరస్కరించడమే కాకుండా సామాజిక సంక్షేమానికి సంబంధించి కొన్ని అత్యంత కీలకమైన వ్యాఖ్యలు చేసింది.జనాభా గణన అనేది పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇందులో న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకోవడానికి ఎలాంటి కారణం కనిపించడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. "జనగణన కుల ప్రాతిపదికన జరగా లా? వద్దా? అనేది పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. దేశంలో వెనుకబడిన తరగతుల జనాభా ఎంత ఉందో, వారి సామాజిక స్థితిగ‌తులు ఎలా ఉన్నాయో ప్రభుత్వం తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే వారికి సరైన సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను అందించడం ప్రభుత్వానికి సాధ్యమవుతుంది" అని వ్యాఖ్యానించారు. ఈ అంశం పూర్తిగా ప్రభుత్వ విధాన నిర్ణయాల పరిధిలోకి వస్తుందని, అందువల్ల దీనిపై జ్యుడీషియల్ రివ్యూకు తావులేదని కోర్టు స్పష్టం చేసింది.పిటిషనర్ ఆందోళన..అంతకుముందు పిటిషనర్ సుధాకర్ గుమ్ముల కోర్టులో తన వాదనలను వినిపిస్తూ.. ఇంత భారీ స్థాయిలో కులాల వారీగా సమాచారాన్ని సేకరించడం వల్ల సమాజంలో లేనిపోని సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ డేటాను రాజకీయ నాయకులు, కార్పొరేట్ సంస్థలు లేదా వివిధ ఏజెన్సీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఇది సామాజిక, రాజకీయ వాదించారు.

# 'టీవీకేది సునామీ విజయం కాదు.. ఆ 8 జిల్లాల్లో ఒక్క సీటు కూడా రాలేదు': పీఎంకే అధినేత సంచలన కామెంట్లు



**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి.. టీవీకే అధినేత విజయ్ సీఎం కూడా అయ్యారు. ఇటీవలే ప్రభుత్వం ఏర్పాటు కాగా.. తాజాగా టీవీకే విజయంపై పీఎంకే అధినేత అన్బుమణి రాందాస్ దీనిపై కొన్ని ఆసక్తికరమైన విమర్శలు చేశారు. విజయ్ సాధించిన ఈ గెలుపును ఒక రాజకీయ సునామీగా అభివర్ణిం చలేమని.. ఎందుకంటే రాష్ట్రంలోని దాదాపు ఎనిమిది జిల్లాల్లో ఆ పార్టీ అసలు ఖాతాయే తెరవలేకపోయిందని ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత సి. జోసెఫ్ విజయ్ సాధించిన విజయంపై పట్టాళి మక్కల్ కట్చి (పీఎంకే) అధ్యక్షుడు అన్బు మణి రాందాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. చెన్నైలో మంగళవారం జరిగిన పీఎంకే పార్టీ ముఖ్య నేతల, కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం, విజయ్ ముఖ్యమంత్రి కావడం వెనుక ప్రజల్లో వచ్చిన మార్పే కార ణమని అంగీకరిస్తూనే.. దీనిని ఒక రాజకీయ సునామీగా మాత్రం తాము భావించడం లేదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో టీవీకే పార్టీకి ఓటు వేసిన ఓటర్ల తీర్పును తాము గౌరవి స్తామని.. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన ఏకపక్ష గాలి వీచలేదనేది వాస్తవమని ఆయన విశ్లేషించారు.8 జిల్లాల్లో ఒక్క సీటు కూడా రాలేదు..!తమిళనాడు రాజకీయాల్లో నిజమైన సునామీలు అంటే ఎలా ఉంటాయో అన్బుమణి రాందాస్ ఉదాహరణలతో వివరించారు. "గతంలో 1991, 1996 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను అసలైన రాజకీయ సునామీలుగా చెప్పుకోవచ్చు. ఒకవేళ ఇప్పుడు కూడా అలాంటి ప్రభంజనమే వచ్చి ఉంటే.. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ కనీసం 160కి పైగా స్థానాలను కైవసం చేసుకోవాల్సింది. కానీ ఈ ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం 108 స్థానాలకే పరిమితమైంది. ఇది మ్యాజిక్ ఫిగర్ (సరిపడా మెజారిటీ) కంటే తక్కువేనని గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా తమిళనాడులోని మొత్తం 38 జిల్లాల్లో దాదాపు ఎనిమిది జిల్లాల పరిధిలో టీవీకే ఖాతా కూడా తెరవలేకపోయింది. ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందంటేనే ఇది సునామీ కాదని అర్థమవుతోంది" అని అన్బుమణి గణాంకాలతో సహా వివరించారు. కాగా ఈ ఎన్నికల్లో పీఎంకే పార్టీ తాము పోటీ చేసిన 18 స్థానాల్లో కేవలం నాలుగు చోట్ల విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. విజయ్‌తో 30 నిమిషాల ఏకాంత భేటీ..! ఎన్నికల్లో ఘన రాష్ట్రంలోని అభినందించారు.

# కంటిచూపు కోసం ఆపరేషన్ చేయిస్తే.. శవమై తిరిగొచ్చిన ఆరేళ్ల చిన్నారి.. వైద్యులదే తప్పా?



**పూణే:** పూణేలోని ప్రఖ్యాత దీనానాథ్ మంగేష్కర్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయించు కునేందుకు వెళ్లిన ఆరేళ్ల చిన్నారి హఠాత్తుగా మరణించింది. ముఖ్యంగా ఆపరేషన్ థియే టర్‌కు తీసుకెళ్లి మత్తు మందు ఇచ్చాక ప్రాణాలు కోల్పోయింది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ పాప చనిపోయిందని, న్యాయం చేయమంటూ వేడుకుంటుం డగా.. వైద్యులు మాత్రం గుండెపోటు వల్లే బాలిక చనిపోయిందని చెబుతున్నారు. మరోవైపు పోలీసులు ఈ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. మహారాష్ట్ర పూణేలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఎవరూ ఊహించని ఘటన చోటు చేసుకుంది. కంటి సమస్య ఉండడంతో చిన్నపాటి చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లిన ఆరేళ్ల చిన్నారికి.. ఆపరేషన్ చేయాలని చెప్పిన వైద్యులు లోపలికి తీసుకెళ్లారు. అయితే సమస్య పోయి పాప ఆనందంగా బయటకు వస్తుందనుకుంటే.. ఆపరేషన్ థియేటర్ నుంచి శవమై తిరిగొచ్చింది. తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిల్చింది. పూణేలోని ప్రముఖ 'దీనానాథ్ మంగేష్కర్ ఆసుపత్రి' (డీఎమ్‌హెచ్) లో సోమవారం జరిగిన ఈ విషాద ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వైద్యుల ఘోర నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయిందని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మహారాష్ట్రలోని గోండియా ప్రాంతానికి చెందిన ఒక కుటుంబం తమ ఆరేళ్ల కుమార్తె కంటి సమస్య నివారణ కోసం ఈ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఈక్రమంలోనే ఆమెను పరీక్షించిన వైద్యులు చిన్న సర్జరీ చేస్తే సమస్య నయమైపోతుందన్నారు. దీంతో మే 18వ తేదీ సోమవారం రోజు వాళ్లు మళ్లీ పాపను తీస్కొని ఆస్పత్రికి వచ్చారు. ఇలా మధ్యాహ్నం 2 గంటల సమయంలో సర్జరీ కోసం చిన్నారిని ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లారు. కానీ దురదృష్టవశాత్తు ఆపరేషన్ జరుగుతుండగానే.. చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. ఇదే విషయాన్ని సిబ్బంది కుటుంబ సభ్యులకు తెలియజేయగా.. వారు కన్నీరుమున్నీరు అవుతూనే ఆస్పత్రిలో గొడవ చేశారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే పాప ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు.
కంటి వైద్య నిపుణుడు డాక్టర్ అనిల్ దూద్‌భాతే మాట్లాడుతూ.. సాధారణంగా ఏడాది లోపు పిల్లలకు లెన్స్ అమర్చడం సాధ్యం కాదని, అందుకే ఐదు లేదా ఆరేళ్ల వయసు వచ్చాక లెన్స్ అమర్చడానికి రెండోసారి సర్జరీ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# సీపీఐ వార్నింగ్.. క్యాబినెట్‌లో మిత్రపక్షాలకు చోటుపై విజయ్ కీలక నిర్ణయం



**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ పార్టీ టీవీకే అనూహ్య విజయం సాధించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌ను చేరడంలో విఫలమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే వంటి పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు విజయ్. కానీ, అన్నాడీఎంకే రెండు వర్గాలుగా చీలిపోగా.. ఓ వర్గం విజయ్‌కు మద్దతుగా బలపరీక్షలో ఓటేయడంతో వారు టీవీకే ప్రభుత్వంలో చేరతారంటూ ఊహాగా నాలు ఊపందుకున్నాయి. దీనిపై టీవీకే క్లారిటీ ఇచ్చింది.ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని మంత్రివర్గంలోకి కూటమి పార్టీలు చేరాలని అధికార తమిళక వెట్రి కళగం కోరింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆదవ అర్జున్ తెలిపారు. సామాజిక న్యాయం ఆధారంగా పనిచేస్తున్న నాయకులు, పార్టీలు తమకు సహకరించాలనేది ముఖ్యమంత్రి కోరికని మంత్ర అర్జున్ పేర్కొన్నారు. "క్యాబి నెట్‌లో చేరే ఎమ్మెల్యేల గురించి వివరాలను ముఖ్యమంత్రి త్వరలో ప్రకటిస్తారు. కూటమి పార్టీలు మంత్రివర్గంలో చేరాలని ఆయన చెప్పారు. అలాగే, లెఫ్ట్‌పార్టీలు బయట నుంచి మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. మేము ఎల్లప్పుడూ వారి నిర్ణయాన్ని గౌరవిస్తారు. ఇది సామాజిక న్యాయంపై పనిచేసే ప్రభుత్వం" అని ఆధవ్ అర్జున మీడియాతో అన్నారు.అలాగే, "విదుతలై చిరుతైగల్ పార్టీ అధ్యక్షుడు తిరుమావళవన్, ముస్లిం లీగ్ మన ఇస్లామిక్ సోదరులు మంత్రివర్గంలో ఉండాలని మేము వినయపూర్వకంగా కోరుకుంటున్నాం... క్యాబినెట ఒక కుటుంబంలా ఉండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారు. వీసీకే అయినా.. ఐయూఎంఎల్ అయినా అందరూ మంత్రివర్గంలో చేరాలనే కోరికను మేము వ్యక్తం చేశాం" అని ఆయన చెప్పారు. అన్నాడీఎంకే రెబల్స్‌ను ప్రభుత్వంలో చేర్చుకుంటారనే ప్రచారం జరుగుతోన్న వేళ.. టీవీకే దీనిపై స్పష్టతనిచ్చనట్టయ్యింది. అన్నాడీఎంకేను ప్రభుత్వంలో చేర్చుకుంటే తాము మద్దతు ఉపసం హరించుకునే విషయంలో పునరాలో చిస్తామని సీపీఎం హెచ్చరించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. అయితే, ఈ వార్తలను టీవీకే తోసిపుచ్చింది.ప్రభుత్వంలో చేరాలని సీపీఎం, ఇంకా మూడు పార్టీలకు తమ పార్టీ ఆహ్వానించినట్టు మంత్రి ఆదవ్ అర్జున స్పష్టం చేశారు. విజయ్ నాయకత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై చివరి నిమిషం వరకు హైడ్రామాకు కారణమైన విదుతలై చిరుతైగళ్ కట్చిని కూడా క్యాబిన ట్‌లోకి ఆహ్వానించారు.అయితే, క్యాబినెట్ మంత్రివర్గ విస్తరణ గురించి వివరాలపై మాట్లాడటానికి అర్జున నిరాకరించారు. తమ అధినేత విజయ్ త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన చేస్తారని ఆయన చెప్పారు. టీవీకే తర్వాత 5 స్థానాలతో కూటమిలో అతిపెద్ద భాగస్వామి అయిన కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామ్యం పంచుకోనుందని ఆధవ్ అర్జున ధ్రువీకరించారు. "ముఖ్యమంత్రి మరోసారి వారిని (సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్) ఆహ్వానించారు. అది ఆయన కల కూడా' అని ఆధవ్ అర్జున పేర్కొంటూ, వీసీకే అధినేత తొల్ తిరుమావళవన్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తమ టీవీకే పార్టీ ఎల్లప్పుడూ సామాజిక న్యాయం కోసమే నిలబడుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజాతీర్పునకు విరుద్ధంగా డీఎంకేలోని కొన్ని వర్గాలు, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి కూటమి కట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాని నేపథ్యంలో, బయటి నుంచి డీఎంకే మద్దతుతో అన్నాడీఎంకే అధికారాన్ని చేజిక్కిం చుకునేందుకు ఈ వ్యాఖ్యలు చేశారు.

# నిరుద్యోగులే టార్గెట్‌గా వెలిసిన సరికొత్త రాజకీయ పార్టీ.. అసలేమిటీ కాక్రోచ్ జనతా పార్టీ





**న్యూఢిల్లీ :** దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న నిరు ద్యోగంపై, యువత ఆవేదనపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్య కాంత్ చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు సరికొత్త డిజిటల్ విప్లవానికి దారి తీశాయి. నిరుద్యోగులను 'బొద్దింకలు, సోమరిపోతులు' అంటూ సంబోధించిన సీజేఐ వ్యాఖ్యలకు నిరసనగా.. ఓ 30 ఏళ్ల యువకుడు ఏకంగా 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేప) పేరిట ఒక వినూత్న రాజకీయ పార్టీని నెలకొల్పారు. అయితే పార్టీ స్థాపించిన కేవలం 48 గంటల్లోనే ఏకంగా 40 వేల మంది యువత ఇందులో సభ్యులుగా చేరారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.భారతదేశంలో ఇప్పటికే వందేలాది రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్కొక్కరూ ఒక్కో రకమైన సిద్ధాంతం, ఆశయంతో వాటిని స్థాపిస్తూ ఉంటారు. ఇప్పటి వరకు మనకు ఇలాంటివే తెలుసు. కానీ తాజాగా ఓ సరికొత్త రాజకీయ పపార్టీ వెలుగులోకి వచ్చింది. అది కూడా ఎవరూ ఊహించని ఓ సరికొత్త పేరుతో. ఆ పేరు మరేంటో కాదు.. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ). ఢిల్లీకి చెందిన 30 ఏళ్ల యువకుడు అభిజీత్ దీప్కే.. ఈ పార్టీని స్థాపించగా.. రెండు రోజుల్లోనే 40 వేల మంది చేరారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.అసలీ పార్టీ ఎలా పుట్టుకొచ్చిందంటే..?ఇటీవల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్య కాంత్ చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దేశంలోని నిరుద్యోగులు సోమరిపోతులుగా, బొద్దింకలుగా మారిపోయారని.. వారంతా జర్నలిస్టులు, న్యాయవాదులు, సమాచార హక్కు కార్యకర్తల ముసుగులు వేసుకుని వ్యవస్థలపై దాడులకు తెగబ డుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఈ కామెంట్లు దేశవ్యాప్తంగా దుమారం రేపాయి. ఆ తర్వాత తన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించారని సీజేఐ వివరణ ఇచ్చినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ వ్యాఖ్యలకు డిజిటల్ రూపంలో కౌంటర్ ఇచ్చేందుకే.. ఢిల్లీకి చెందిన అభిజీత్ దీప్కే మే 16వ తేదీన ఈ 'కాక్రోచ్ జనతా పార్టీ'ని స్థాపిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.పార్టీ సిద్ధాంతాలు.. వింతైన అర్హతలు!తమ పార్టీ పూర్తిస్థాయిలో యువత కోసం పని చేస్తుందని.. ప్రజాధనం ఎటు పోతుందో పాలకులను నిలదీయడమే తమ ముఖ్య ఉద్దేశమని వ్యవస్థాపకుడు అభిజీత్ తెలిపారు. ఈ పార్టీ నినాదాలు కూడా చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. తాము "సెక్యులర్, సోషలిస్ట్, డెమోక్రటిక్" మాత్రమే కాదు.. తమ పార్టీకి "లేజీ (సోమరితనం)" కూడా ఒక ప్రధాన నినాదమని ప్రకటించారు. అంతేకాదు ఈ పార్టీలో సభ్యత్వం పొందడానికి పెట్టిన అర్హతలు చూస్తే ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే. ఎందుకంటే.. దరఖాస్తుదారు తప్పనిసరిగా నిరుద్యోగి అయి ఉండాలి. అలాగే శారీరకంగా సోమరితనం కలిగి ఉండాలి (మానసికంగా కాదు). నిరంతరం స్మార్ట్‌ఫోన్‌కు, సోషల్ మీడియాకు అతుక్కుపోయే అలవాటు ఉండాలి. అన్నింటికంటే ముఖ్యంగా.. వ్యవస్థలపై ఉన్న ఆగ్రహాన్ని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై అద్భుతంగా వెళ్లగక్కే నైపుణ్యం ఉండాలి.రాజకీయ ప్రముఖుల క్రేజీ ట్వీట్లు..ఈ వినూత్న పార్టీని ప్రకటించిన కేవలం స్పందన లభించింది.

# అల్లుడిపై ప్రేమతో.. కిలోన్నర వెండితో చెప్పులు చేయించిన మామ.. ఖర్చు ఎంతొచ్చిందంటే?



**న్యూఢిల్లీ :** బిడ్డ, అల్లుడిపై ప్రేమను తల్లిదండ్రులు.. కానుకలు ఇస్తూ వ్యక్త పరుస్తుంటారు. అచ్చంగా ఇదే పని చేశాడో వ్యక్తి. తనకు అల్లుడిపై ఉన్న ప్రేమను తెలిపేందుకు.. ఆయన కోసం ఏకంగా వెండి చెప్పులే తయారు చేయించాడు. ఏకంగా కిలోన్నర వెండితో రూ.4 లక్షలు ఖర్చు చేసి మరీ చెప్పులు చేయించిన మామ.. అల్లుడికి వాటిని అందజేస్తూ తెగ మురిసిపో యాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతుండగా.. అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. ప్రస్తుతం మార్కెట్‌లో వెండి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇలాంటి తరుణంలో మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి తన అల్లుడిపై ఉన్న ప్రేమతో ఎవరూ ఊహించని ఒక అద్భుతమైన కానుకను అందజేశారు. సాంప్రదాయానికి విలాసాన్ని జోడిస్తూ.. ఏకంగా కిలోన్నర స్వచ్ఛమైన వెండితో ప్రత్యేకంగా రూపొందించిన ఐకానిక్ 'కొల్హాపురి' చెప్పులను కానుకగా ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ లగ్జరీ పాదరక్షల తయారీ కోసం సదరు వ్యక్తి దాదాపు రూ. 4.25 లక్షల వరకు ఖర్చు చేయడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లగ్జరీ బ్రాండ్ ప్రాడా రూపొందించే కొల్హాపురి మోడల్ చెప్పుల ధర (సుమారు రూ. 84,000) కంటే ఇది ఎన్నో రెట్లు ఎక్కువ కావడం గమనార్హం.అధిక మాసం సందర్భంగా అల్లుడికి అదిరిపోయే కానుక..!హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి రెండున్నర నుంచి మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అధిక మాసంలో అల్లుళ్లకు బంగారం, వెండి వస్తువులను కానుకలుగా ఇవ్వడం ఒక సాంప్రదాయం. ఇందులో భాగంగానే సాంగ్లీకి చెందిన ఒక జ్యువెలర్ ద్వారా కొల్హాపూర్‌కు చెందిన ప్రముఖ చర్మకారుడు, వెండి నిపుణుడు విక్రాంత్ మాలికి ఈ వింత ఆర్డర్ అందింది. గత రెండు దశాబ్దాలుగా వెండితో రకరకాల వస్తువులను తయారు చేస్తున్న విక్రాంత్ మాలి.. తన జీవితంలో ఎప్పుడూ పాదరక్షలను తయారు చేయలేదు. మార్చి నెలలో జ్యువెలర్ ఈ ప్రతిపాదనతో తనను సంప్రదించినప్పుడు ఇది తన జీవితంలోనే ఒక అరుదైన అవకాశంగా భావించి ఆయన ఈ సవాలును స్వీకరించారు.తొమ్మిది రోజులపాటు తీవ్రంగా శ్రమించి తయారు..!ఈ వినూత్న చెప్పుల తయారీ కోసం క్లయింట్ 95 శాతం స్వచ్ఛత కలిగిన 1.5 కిలోల వెండిని అందించారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో వెండి ధర దాదాపు రూ. 2.7 లక్షలుగా ఉంది. ఏప్రిల్ నెలలో పని ప్రారంభించిన విక్రాంత్ మాలి.. ముందుగా ఒక నాణ్యమైన లెదర్ కొల్హాపురి చెప్పును కొనుగోలు చేసి, దాని డిజైన్‌ను వారాల తరబడి క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆ తర్వాతే ఈ చెప్పులను తయారు చేయడం ప్రారంభించారు

# కలెక్టరేట్ ఎదుట హైడ్రామా.. ఒంటిపై పెట్రోల్ పోసుకున్న ఎమ్మెల్యే.. అడ్డుకున్న అనుచరులు



**తమిళనాడు:** కార్మికుల పొట్టగొడుతూ, ఉపాధి హామీలను తుంగలో తొక్కిన ఒక మైనింగ్ కంపెనీ అరాచకాలకు వ్యతిరేకంగా.. రాజస్థాన్‌లోని ప్రజలు నిరసన తెలుపుతున్నారు. చాలా రోజులుగా సాగుతున్న ఈ ఉద్యమానికి స్వతంత్ర్య ఎమ్మెల్యే రవీంద్ర సింగ్ భాటి మద్దతు తెలిపారు. ఈక్రమంలోనే మంగళవారం రోజు కలెక్టరేట్‌ను ముట్టడించారు. కానీ పోలీసులు లోపలికి వెళ్లనివ్వకపోవడంతో.. ముందస్తుగా తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ తీసుకుని ఒంటిపై పెట్రోల్ పోసుకున్నారు ఎమ్మెల్యే. పోలీసులు, ఆయన అనుచరులు అప్రమత్తమై ఆయన్ను నిలువరించడంతో పెను ప్రమాదం తప్పింది.రాజస్థాన్‌లోని బార్మర్ జిల్లాలో మంగళవారం రోజు ఓ హైడ్రామా చోటు చేసుకుంది. ఒక మైనింగ్ కంపెనీ బాధితులు, స్థానిక కార్మికుల పక్షాన నిలబడి గత కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్న యువ స్వతంత్ర ఎమ్మెల్యే రవీంద్ర సింగ్ భాటి .. కలెక్టరేట్ కార్యాలయం ముందే ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్ప డటం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. అధికారుల మొండి వైఖరి, పోలీసుల బలప్రయోగంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన తీసుకున్న ఈ తీవ్ర నిర్ణయంతో ఆందోళ నకారుల్లో ఒక్కసారిగా భయాందోళనలు, గందరగోళం నెలకొన్నాయి.ఒంటిపై పెట్రోల్ పోసుకున్న ఎమ్మెల్యే..!బార్మర్ పరిధిలోని షియో నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన రవీంద్ర సింగ్ భాటి.. గత రెండు వారాలుగా స్థానిక ప్రజలతో కలిసి నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం రోజు ఆందోళనకారులతో కలిసి ఆయన బార్మర్ కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించారు. అయితే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు వారిని లోపలికి వెళ్లకుండా ప్రధాన గేటు వద్దే అడ్డుకున్నారు. పోలీసుల చర్యతో తీవ్ర ఆగ్రహానికి గురైన రవీంద్ర భాటి.. ఒక్కసారిగా తన వద్ద ఉన్న పెట్రోల్ నింపిన బాటిల్ తీసుకుని.. ఒంటిపై పోసుకున్నారు."కార్మికులపై జరుగుతున్న అరాచకాలను నేను ఎంతమాత్రం సహించను. కావాలంటే నన్ను చంపేయండి. అంతేకాని అమాయక కార్మికులను కాదు (ముఝే మారో, ఉన్హే మత్ మారో)" అంటూ పోలీసులతో ఘర్షణకు దిగారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీ తంగా వైరల్ అవుతోంది. ఎమ్మెల్యే ఒక్కసారిగా పెట్రోల్ పోసుకోవడంతో అప్రమత్తమైన పోలీసులు, పట్టుకుని నియంత్రించారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# వైశాఖంలో అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం? ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!

తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాౌలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

### చందిప్ప క్షేత్రం చరిత్ర

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

### ఆలయ జీర్ణోద్ధరణ

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

### ఆలయ విశేషాలు

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో



గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

### అభిషేక ప్రియుడు

శివుడు అభిషేక ప్రియుడు కాబట్టి ఒక నియమానుసారం ఐదు సోమవారాలు కానీ, ఐదు పౌర్ణములు కానీ, ఐదు మాస శివరాత్రులు కానీ సోమేశ్వర మరకత లింగాన్ని అభిషేకించి, అర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. ముఖ్యంగా అర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. పౌంఅర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. ్ణమి రోజున లింగాభిషేక జలాలతో స్నానం చేస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. అలాగే బ్రాహ్మీ ముహూర్తంలో మరకత సోమేశ్వర స్వామికి అభిషేకం చేస్తే పరమశివుని కటాక్షం త్వరగా సిద్ధిస్తుందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

### క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

### సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

### పూజోత్సవాలు

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

### ఎలా చేరుకోవాలి?

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.


### ఓం నమః శివాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# శ్రీ చక్రం ఆకారంలో "దేవీ ఆలయం" - మహిళలే "పూజారులు"!

ఏదైనా దేవాలయానికి వెళ్లినా అక్కడ పురుషులే పూజారులుగా ఉంటారు. వాళ్లే అన్ని రకాల పూజలు నిర్వహిస్తారు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే గుడిలో మాత్రం మహిళలు అర్చకులుగా మారి పూజాదికాలు నిర్వహిస్తారు. వీరితో పాటు రైతులూ ఉంటారు. పైగా ఈ దేవాలయాన్ని శ్రీ చక్రం ఆకారంలో నిర్మించడం విశేషం. అంతేకాకుండా ఈ ఆలయం వెనుక మరికొన్ని ఆసక్తికరమైన అంశాలూ ఉన్నాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

పైన చెప్పిన వివరాలు అన్నీ దేవీపురం క్షేత్రం ప్రత్యేకతలు. త్రిపురసుందరి కోరి మరీ కట్టించుకున్న మహిమాన్వితమైన క్షేత్రం. దాదాపు 10 ఎకరాల్లో నిర్మించిన ఈ ఆలయం ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం దేవీపురంలో ఉంది. ఈ ఆలయాన్ని మహామేరు శ్రీ చక్రం ఆకారంలో నిర్మించారు. అంతేకాకుండా 108 అడుగుల ఎత్తు, 108 అడుగుల వెడల్పు, 9 ఆవరణలతో మూడు అంతస్తుల్లో ఈ గుడి ఉంటుంది. గర్భాలయంలో కొలువైన మూలమూర్తి.. సహస్రాక్షి రాజరాజేశ్వరిగా పూజలు అందుకుంటుంది. రాజరాజేశ్వరి దేవితో పాటు 108 దేవతల విగ్రహాలను ఉపాలయాల్లో ప్రతిష్ఠించారు. కులమతాలకు అతీతంగా ఎవరైనా దర్శించుకునేలా నిర్మించిన ఈ ఆలయం నిర్మాణం వెనుక ఆసక్తికరమైన కథనం ఉందిఎవరు నిర్మించారు: ముంబయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్‌లో అణుశాస్త్రవేత్తగా పని చేసేవారు డా. ప్రహ్లాద శాస్త్రి. అమ్మవారి భక్తుడు కావడంతో నిత్యం ధ్యానం చేసేవారు. అయితే ఇలానే ఓసారి ధ్యానంలో ఉన్నప్పుడు తన కోసం ఓ గుడి నిర్మించమని త్రిపురసుందరీదేవి ఆయన్ని ఆదేశించిందట. దాంతో చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి.. సొంతూరు వైజాగ్?కు చేరుకుని అమ్మవారి ఉపాసకుడిగా,మృతానంద స్వామిగా మారారు. అలా మొదటగా 1985లో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారట. అయితే అది పూర్తి కావడానికి దాదాపు 10 సంవత్సరాల సమయం పట్టిందంట. ఆలయ



నిర్మాణానికి తగిన చోటును వెతుకుతూ ఇక్కడ తవ్విన సమయంలో అగ్నిలో కాల్చిన గుర్తులున్న పంచలోహ శ్రీచక్ర మహామేరువు కనిపించిందట. దీని గతచరిత్ర పరిశోధిస్తే.. ఈ ప్రాంతంలో దాదాపు 250 సంవత్సరాల క్రితం గొప్ప యాగం జరిగినట్లుగా, అది పూర్తికాగానే ఆ శ్రీచక్ర మహామేరువును భూమిలో నిక్షిప్తం చేసినట్లుగా తెలిసిందట. దీంతో ఆ శ్రీచక్రాన్ని ఆధారంగా చేసుకునే ఇక్కడ ఆలయాన్ని రూపొందించారని ప్రశస్తి.కులమతాలకు అతీతంగా: ఇక్కడ పూజారులు ఎవరూ ఉండరు. స్థానిక రైతులు, మహిళలు మాత్రమే శ్రీ కూర్చుని పూజలు చేసుకునేలా శివలింగాలూ ఉంటాయి. చండీహోమం, నవావరణ అర్చన, రుద్రాభిషేకంతో పాటు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారిని పూజించి, ఏదయినా మొక్కుకుంటే త్వరగా నెరవేరుతుందనివిద్యా పూజా విధానాన్ని నేర్చుకుని ఇక్కడ అర్చకులుగా వ్యవహరిస్తున్నారు. రైతులకు తొలి ప్రాధాన్యం ఇచ్చే ఈ ఆలయంలో ఎవరైనా పూజారులుగా పనిచేయొచ్చని అంటారు ఆలయ నిర్వాహకులు. ఇంకా.. శివాలయంలో ఒకేసారి 1000 మంది కూర్చుని పూజలు చేసుకునేలా శివలింగాలూ ఉంటాయి. చండీహోమం, నవావరణ అర్చన, రుద్రాభిషేకంతో పాటు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారిని పూజించి, ఏదయినా మొక్కుకుంటే త్వరగా నెరవేరుతుందని భక్తుల నమ్మకం. ఇక మహాశివరాత్రి, కార్తికమాసం, దేవీనవరాత్రుల సమయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచీ భక్తులు ఈ క్షేత్రానికి వస్తుంటారు.

అమ్మాయిల కోసం గురుకుల పాఠశాల: కేవలం ఆలయం మాత్రమే కాకుండా శ్రీ విద్యా ట్రస్టు నేతృత్వంలో అమ్మాయిల కోసం "అమృతకన్య" అనే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. ఔత్సాహికులకు చదువుతోపాటు అమ్మవారి సాధనపట్ల కూడా అవగాహన కల్పిస్తారు. అదే విధంగా మహిళలకు పలు అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు అందించి, ఆదాయబాట పట్టేలానూ ప్రోత్సహిస్తున్నారు.

ఎలా చేరుకోవాలి: ఈ ఆలయం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని దేవీపురంలో ఉంది. కాబట్టి రైలు ద్వారా రావాలనుకునే భక్తులు అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో దిగి అక్కడి నుంచి బస్సులు, ప్రైవేట్? వాహనాల ద్వారా గుడి వద్దకు చేరుకోవచ్చు. రైల్వే స్టేషన్? నుంచి దేవాలయానికి 12 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది.

# ప్రపంచ నవ్వుల దినోత్సవం" - నవ్వకపోవడంతో ఏం కోల్పోతున్నారో తెలుసా?




"నవ్వడం యోగమో కాదో తెలియదుగానీ.. నవ్వకపోవడం మాత్రం ఖచ్చితంగా రోగమే"! అవును మరి, మనస్ఫూర్తిగా నవ్వితే మెదడులో మన మనసుకు నచ్చిన దోస్తులాంటి బీటా-ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి. బ్రెయిన్?ను ప్రెషర్?లోకి నెట్టే కార్టిసాల్, ఎపినెఫ్రిన్ వంటి ఎనిమీ హార్మోన్స్ తగ్గిపోతాయి. ఫస్ట్ ఇవి రెండూ జరిగితే చాలు, రోజంతా మనస్సు హాయిగా ఉంటుంది. ఇక ఆ తర్వాత అన్నీ లాభాలే అంటే నమ్మాల్సిందే.మరి, ఇంతకీ మీలోని ఆ మనిషి "మర మనిషి"లా ఎందుకు మారిపోతున్నాడట? కేవలం టాస్క్? యాక్సెప్టెడ్?, టాస్క్? కంప్లీటెడ్ అని పలకడానికి మాత్రమే పెదాలను వాడుతూ.. ఎలాంటి ఫీలింగ్స్ లేని రోబో వెర్షన్?లా ఎందుకు బిహేవ్? చేసున్నాడట? ఈ పరిస్థితి లాంగ్? టైమ్?లో ఎలాంటి సమస్యలను.. కాదు కాదు, ఎంతటి ముప్పును తెచ్చి పెడుతుందో ఆ మనిషి కాస్తైనా ఐడియా ఉందా?? మనసులోకి బందిపోట్ల తీరుగా చొరబడే నెగెటివ్ థాట్స్?ను.. ఒఆ మనిషికి తెలుసంటనా..? లేదంటనా?? సరే, ఇప్పటిదాకా జరిగిందేదో జరిగిపోయింది. ఇవాళ "ప్రపంచ నవ్వుల దినోత్సవం". ప్రతి ఏటా మే ఫస్ట్ సండేను ఇలా స్నంత వరకూ టాస్క్ ఉంటుంది. ఇంకా చెప్పాలంటే జీవించి ఉన్నంత వరకూ ఏదో ఒక టాస్క్? రన్? అవుతూనే ఉంటుంది. దానికి నవ్వడాన్ని ఆపడం ఎందుకు? ఇవి రెండూ వేర్వేరు విషయాలు కదా! మీకు తెలుసా? సీరియస్?గా, మానసిక ఒత్తిడితో పనిచేయడం కన్నా, ఆహ్లాదకర వాతావరణంలో పనిచేస్తే ఔట్? పుట్? క్వాలిటీగా వస్తుందని రీసెర్చ్?లు చెబుతున్నాయి. సంతోషంగా పనిచేసే ఉద్యోగులు ఇతరులకన్నా 13% ఎక్కువ రిజల్ట్? తెస్తున్నారని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన "సైద్ బిజినెస్ స్కూల్" రీసెర్చ్ వెల్లడించింది. సో.. నీ టాస్క్? పర్ఫెక్ట్?గా కంప్లీట్? కావడానికి కూడా నువ్వు నవ్వాలంట గురూ!చైన్ లింక్..ఇక నీ పర్సనల్?, ఫ్యామిలీ, రిలేషన్స్.. వీటన్నింటినీ బలంగా లింక్? చేసే అత్యంత బలమైన గొలుసు ఏదైనా ఉందంటే, చెబితే నమ్మవుగానీ అది నీ నవ్వేనట! ముఖంలో చిరునవ్వుతో కనిపించే వారిని చూస్తే ఎదుటివారికి ఒక రిలాక్సేషన్? ఫీల్? కలుగుతుందట. అప్రయత్నంగా వారి పెదాలపైనా ఒక స్పార్క్? జనరేట్? అవుతుందట. కాలిఫోర్నియా యూనివర్సిటీ పరిశోధకులు దాదాపు 30 ఏళ్ల పాటు నిర్వహించిన లాంగిట్యూడినల్ అధ్యయనం ప్రకారం.. మనస్ఫూర్తిగా నవ్వుతూ కనిపించే వారు ఇతరులతో పోలిస్తే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తేల్చింది. నవ్వేవారు అందరికీ నచ్చేస్తారు. అందరికీ లవబుల్? అయిపోతారట. అంతే మరి.. ఎక్కడ చూసినా రాళ్లు కుప్పలు తెప్పలు. రత్నాలు మాత్రమే అక్కడక్కడా! పక్కవాళ్లు కూడా పట్టుకుంటారు.. కాస్త జారనివ్వు బాసూ!

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!

'ఏకాగ్రత, జ్ఞాపకశక్తి' తగ్గిపోతోందా - ఈ పనులతో మీ బ్రెయిన్ షార్ప్‌గా పనిచేస్తుందట!

జ్ఞాపకాలు పదేపదే గుర్తుకొస్తూ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేసే అరుదైన ఆప్తులు. జ్ఞాపకశక్తిని కలిగి ఉండటం ఓ అరుదైన వరం. అదే లేకుంటే మన జీవితానికి ఎలాంటి విలువ లేదు. వ్యక్తి సామాజిక, భావోద్వేగ స్పందనల్లో, అర్థవంతమై పనితీరుల్లో జ్ఞాపకశక్తి కీలక పాత్ర పోషిస్తుంది. మరి ఇంతటి శక్తి సాధనం మన బ్రెయిన్?లో ఎలా పనిచేస్తుంది? ఎప్పుడో జరిగిన సంఘటనల్ని సైతం ఇప్పటికీ ఎలా గుర్తుంచుకుంటుంది? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!జ్ఞాపకాలు 3 రకాలు :సెన్సువల్ మెమొరీ : దీన్నే ఇంద్రియ జ్ఞానం లేదా షార్ట్ టర్మ్ మెమొరీ అని కూడా అనొచ్చు. కొన్ని మిల్లీసెకన్ల మాత్రం ఇది ఉంటుంది. వాసన, శబ్దాలు, దృశ్యాలు లాంటి వాటిని అర్థం చేసుకునేంత సేపు మాత్రమే ఈ జ్ఞాపకం పనిచేస్తుంది. కళ్లు, ముక్కు, నాలుక, చెవులు, చర్మం నుంచి వచ్చే సమాచారాన్ని మెదడులోని ఐదు ఇంద్రియా జ్ఞాన ప్రాంతాలు ప్రాసెస్ చేయడానికి ఇది ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.వర్కింగ్ మెమొరీ : మెదడులోని సమాచారాన్ని కొద్ది సేపు మాత్రమే తాత్కాలికంగా గుర్తుంచుకుని, దాన్ని ఉపయోగించడానికి సహాయపడే మానసిక వ్యవస్థ ఇది. ఎలాగంటే, ఓ వ్యక్తి చెప్పిన మొబైల్ నంబరు లేదా చిరునామాను రాసే వరకు గుర్తుంచుకుంటంది. ఇది బలహీనంగా ఉంటే చదవడం, నేర్చుకోవడం, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బందులు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు.లాంగ్ టర్మ్ మెమొరీ : జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు, అలవాట్లు, నైపుణ్యాలు, సమాచారం, అనుభవాలు, వాస్తవాలు, భావోద్వేగ అనుబంధాలు లాంటి వాటిని బ్రెయిన్?లో సుదీర్ఘకాలం నిక్షిప్తం చేసే సామర్థ్యం దీనిది. అపరిమితమైన సమాచారాన్ని ఇది భద్రపరుస్తుందంటున్నారు నిపుణులు. జ్ఞాపకాల్ని స్టోరేజ్ చేయడం, అవసరమైనప్పుడు రీకాల్ చేసుకోవడం దీని విధులని పేర్కొంటున్నారు.మీ పిల్లల్లో ఈ లక్షణాలు ఉన్నాయా? - అయితే పోషకాహార లోపం ఉన్నట్టేనట!వర్కింగ్ మెమొరీ పరిమితం : మనం ఎంత సమర్థంగా చదవగలం, గుర్తుంచు కోగలం అన్న దానిని వర్కింగ్ మెమొరీ నిర్ధారిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మన అలవాట్లను మార్చుకోవడం, కొన్ని రకాల సులభతర పద్ధతుల్ని అలవరచుకోవడం ద్వారా వర్కింగ్, దీర్ఘకాల జ్ఞాపకాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని అంటున్నారు.ఫోన్లకు దూరంగా జరగండి : స్మార్ట్?ఫోన్లు మీ వర్కింగ్ మెమొరీ సామర్థ్యాన్ని తగ్గిస్తాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ముఖ్యంగా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందట. చివరికి ఫోన్ మీకు దగ్గరలో ఉన్నా, సైలెంట్ మోడ్?లో పెట్టినా, జ్ఞాపకశక్తిని అందుకునే సామర్థ్యాన్ని హరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, మనకు తెలియకుండానే మెదడు స్మార్ట్?ఫోన్ల వైపు లాగుతుంటుంది. కనీసం నోటిఫికేషన్లు అయినా చూద్దామనే భావన మనసులో కలుగుతూ ఉంటుంది. కాబట్టి, ఒక అంశంపై దృష్టి సారించాలనుకున్నప్పుడు ఫోన్?ను దగ్గరలో లేకుండా చూసుకోవాలి.మెదడుతో పరుగులు వద్దు : చదువు, ఉద్యోగం,



ఉద్వేగాల ఒత్తిడి మన బ్రెయిన్?లోని జ్ఞాపకశక్తి జాగాను చాలా వరకు కబ్జా చేస్తాయి. ఏ విషయంలోనైనా మీరు ఆందోళన చెందుతున్నా, పరుగులు తీసే ఆలోచనలతో పక్కదోవ పడుతున్నా, వర్కింగ్ మెమొరీని చాలా వరకు ఖర్చు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మెదడు ఆలోచనల్ని అదుపులో పెట్టుకోవడం, సేదతీరడం లాంటి సాధనాల ద్వారా క్రియాశీలక జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని, ఒత్తిడిని తగ్గించుకోవచ్చంటున్నారు. యోగా, ధ్యానం, బ్రీతింగ్ టెక్నిక్?లు దీనికి సహాయపడతాయట. ముక్కు ద్వారా లోతైనా శ్వాస తీసుకొని, కొద్ది సేపు ఆపి, నోటి ద్వారా నెమ్మదిగా గాలి వదలడం లాంటి సాధనాలు చేయొచ్చు. ఇలా 5 నిమిషాల పాటు పునరావృతం చేసినట్లయితే నాడీ వ్యవస్థపై ఒత్తిడి తగ్గి, అభ్యసన అవకాశాలు మెరుగుపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

చంకింగ్?ను (విభజన) పాటించండి : పెద్ద సమాచారం లేదా డేటాను చిన్నచిన్న అర్థవంతమైన ముక్కలుగా విభజించి సులభంగా గుర్తు పెట్టుకునే, ప్రాసెస్ చేసే ప్రక్రియను అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు. ఎలాగంటే, కొన్ని ఫోన్ నంబర్లు లేదా జాబితాలు/పదాల్ని గుర్తు పెట్టుకోవాలనుకోండి. వాటిని చిన్న చిన్న ముక్కలుగా విడగొట్టి గ్రూపులుగా మెదడులో భద్రపరచుకుంటే, వాటిని జ్ఞాప్తికి తెచ్చుకోవడం ఈజీ అవుతుంది. ఈ క్రమంలో స్టేజీ ఎక్కి ఒక ప్రజంటేషన్ ఇవ్వాలన్నా ఇదే పద్ధతిని పాటిస్తే, మీరు చెప్పే ముఖ్యమైన పాయింట్లు వినే వారికి చక్కగా అర్థమవుతాయి. అర్థవంతమైన సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో విభజించే విధానాన్ని అలవరచుకోవడం ఇక్కడ చాలా కీలకం. దీనివల్ల బ్రెయిన్?పై భారం తగ్గి సునాయసంగా జ్ఞాపకం చేసుకోగలుగుతామట.తిరిగి పొందడం అలవరుచుకోండి : ఒక విషయాన్ని నేర్చుకున్న తర్వాత దాన్ని ఎంత త్వరగా మరిచిపోతామో 19వ శతాబ్దంలో జర్మనీ మానసిక శాస్త్రవేత్త హెర్మన్ ఎబింగాస్ (ఆధారాలతో రుజువు చేశారు. మనం నేర్చుకున్న విషయాల్లో కొన్నింటిని కనీసం 30 నిముషాల్లోపే, దాదాపు సగభాగం వరకు మరిచిపోతామని ఆయన శాస్త్రీయంగా నిరూపించారు. మిగిలిన వాటిని మరుసటి రోజుకు మరిచిపోతామని పేర్కొన్నారు. స్వల్ప సమయంలో ఎక్కువ విషయాన్ని నేర్చుకోవాలనుకున్నప్పుడు ఒకసారి విన్న, చూసిన, నేర్చుకున్న దానిని తిరిగి పొందడం ద్వారా సాధన చేయాలన్నారు. నోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి బదులుగా వాటిని పక్కనబెట్టి, ముఖ్యమైన భావనల్ని మననం చేసుకోవడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. నోట్స్ చూడకుండా, మీరు ఒక విషయాన్ని వేరొకరికి బోధిస్తున్నట్లుగా, చురుకుగా బిగ్గరగా అంటూ ఉండమని సూచిస్తున్నారుమధ్యలో విరామం తీసుకోండి : ఒకేసారి మొత్తం చదవకండి. విషయాన్ని దీర్ఘకాలికంగా గుర్తుంచుకోవడం కోసం, మధ్యనోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి మధ్యలో విరామం తీసుకుంటూ రివిజన్ చేయండి. దీనివల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. కొత్త విషయాన్ని నేర్చుకున్న 2 రోజులు, 7 రోజులు, చివరగా 30 రోజుల తర్వాత రివిజన్ చేయండి. ఈ రోజు, రేపు, ఎల్లుండి చదివి, 7వ రోజున ఆ విషయం గుర్తుందో లేదా తనిఖీ చేయడానికి పేపర్ లేదా కంప్యూటర్?పై రాయండి.సరిగా నిద్రపోండి : గాఢ నిద్రలో జ్ఞాపకాలు స్థిరపడతాయంటున్నారు నిపుణులు. క్రమబద్ధమైన నిద్రవేళలు జ్ఞాపక శక్తి పెరుగుదలకు దోహదపడతాయని సూచిస్తున్నారు.వ్యాయామం : ఏరోబిక్ వ్యాయామం మెదడుకు రక్త ప్రసరణను పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని పేర్కొంటున్నారు.జ్ఞాపకం అనేది కేవలం మేధస్సుకు సంబంధించిన విషయం ఒక్కటే కాదని, అది వ్యూహానికి సంబంధించిందని తెలియజేస్తున్నారు. మన జీవన విధానంలో, చదువులో, పనిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే జ్ఞాపక శక్తిని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చునని సలహా ఇస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# లక్నోని ఓడించిన వైభవ్ సూర్యవంశీని ఆకాశానికి ఎత్తిన సంజీవ్ గోయెంకా

లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ ఓనర్ సంజీవ్ గోయెంకా రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని ఆశీర్వదిస్తూ ఓ పోస్ట్ చేశాడు. రాజస్థాన్ రాయల్స్‌పై లక్నో చిత్తు చిత్తుగా ఓడిపోవడానికి వైభవ్ సూర్యవంశీనే ప్రధాన కారణం. కేవలం 38 బంతుల్లో 93 పరుగులు చేశాడు. అయితే, సంజీవ్ గోయెంకా మాత్రం వైభవ్‌ను పొగడ్తలతో ముంచెత్తుతూ ఓ పోస్ట్ చేశాడు. ఇలానే ఉంటే ప్రపంచమే నీ పాదాల దగ్గరకు వస్తుందని ఆశీర్వదించాడు.రాజస్థాన్ రాయల్స్ చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ చిత్తు చిత్తుగా ఓడింది. 220 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసినా కూడా లక్నో ఓటమిపాలయింది. అందుకు ప్రధాన కారణం 15 ఏళ్ల బుడ్డోడు వైభవ్ సూర్యవంశీ. క్రీజులో ఉన్నంతసేపూ సిక్సర్లు, ఫోర్లతో మోత మోగించి 38 బంతుల్లో 93 పరుగులతో లక్నో పతనాన్ని శాసించాడు. సెంచరీకి కేవలం 7 పరుగుల దూరంలో అవుటై ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.

ఐపీఎల్ ఫ్రాంఛైజీల ఓనర్లలో ఫేమస్ అయిన సంజీవ్ గోయెంకా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. లక్నో ఓడిపోయిందంటే ఆ రోజు కెప్టెన్‌కి స్పెషల్ క్లాస్ ఉంటుంది.



అయితే, సీజన్ ఆరంభంలో ఒకట్రెండు మ్యాచ్‌లలో అలా చేసినా.. లక్నో వరుస ఓటములకు గురవుతుండటంతో చేసేదేమీ లేక సైలెంట్ అయ్యాడు.

అయితే, తాజాగా రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ ఓడిపోయిన అనంతరం సంజీవ్ గోయెంకా సోషల్ మీడియా పోస్టు అందర్నీ ఆకర్షించింది. ఈ పోస్టులో తమ జట్టు ఓటమి గురించి కానీ, ప్లేయర్ల ఆటతీరు గురించి గానీ ఎలాంటి ప్రస్తావన లేకుండా.. 15 ఏళ్ల బుడ్డోడిని ఆకాశానికి ఎత్తుతూ ఓ పోస్ట్ చేశాడు. వైభవ్ సూర్యవంశీతో ఉన్న ఫొటోలు షేర్ చేసి ఓ రోజు ప్రపంచమే నీ పాదాల చెంతకు వస్తుంది అంటూ ఆశీర్వదించాడు."ప్రపంచం నీ టాలెంట్‌ను చూసింది. దేశం నీలో తన భవిష్యత్తును చూస్తోంది. చాలా చిన్న వయస్సులోనే నీ భుజాలపై ఎంతో బాధ్యత పడింది. అయితే, ఆ బాధ్యతలను మోయగల సామర్థ్యం నీకు ఉంది. నీ అమాయకత్వాన్ని అలానే ఉంచుకో.. నీ ప్రతిభకు మరింత పదును పెడుతూ ముందుకు సాగు.. అప్పుడు ప్రపంచమే నీ కాళ్ల ముందు ఉంటుంది. నీ కోసం ప్రార్థనలు, ఆశీర్వాదాలు, ప్రేమ ఎప్పుడూ ఉంటాయి వైభవ్" అంటూ సంజీవ్ గోయెంకా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశాడు.ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ హేమాహేమీ ప్లేయర్లకు దీటుగా నిలిచాడు. ఏ రికార్డుల్లోనూ తానేమీ తక్కువ కాదంటూ నిరూపించాడు. ఐపీఎల్ ఫాస్టెస్ట్ ఇండియన్ సెంచరీ, సిక్సర్లలో సునామీ ఇలా అన్ని రికార్డులు తన మీదే వేసుకున్నాడు. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ 13 ఇన్నింగ్స్‌లలో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలతో 579 పరుగులు నమోదు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు.

## ప్లేఆఫ్స్ రేసులో దూసుకొచ్చిన రాజస్థాన్.. 10 సిక్సర్లతో లక్నో బౌలర్లను ఉతికేసిన సూర్యవంశీ..!

ఐపీఎల్ 2026లో ప్లేఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన చావో రేవో పోరులో రాజస్థాన్ రాయల్స్ అద్భుత విజయం సాధించింది. జైపూర్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలుపొంది పాయింట్ల పట్టికలో టాప్-4లోకి దూసుకెళ్లింది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో.. మిచెల్ మార్ష్ (96), జోష్ ఇంగ్లిస్ (60) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 220 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం వైభవ్ సూర్యవంశీ విధ్వంసంతో రాజస్థాన్.. మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేజ్ పూర్తి చేసింది.ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచులో రాజస్థాన్ రాయల్స్ అదరగొట్టింది. వైభవ్ సూర్యవంశీ విధ్వంసంతో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. జైపూర్ వేదికగా జరిగిన మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. 220/5 రన్స్ స్కోరు చేసింది. అనంతరం రాజస్థాన్.. మరో 5 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేజ్ చేసింది. దీంతో పాయింట్స్ టేబుల్‌లో టాప్-4లోకి దూసుకెళ్లింది.



ఈ మ్యాచులో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది లక్నో. అయితే ఓపెనింగ్ బ్యాటర్ మిచెల్ మార్ష్ 57 బంతుల్లో 96 రన్స్ చేయడంతో లక్నో భారీ స్కోరు చేసింది. జోష్ ఇంగ్లిస్ 29 బంతుల్లో 60 రన్స్, రిషభ్ పంత్ 23 బంతుల్లో 35 రన్స్ చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది.

అనంతరం ఛేజింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్‌కు వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైశ్వాల్ అదిరే ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు 6.3 ఓవర్లలో 75 పరుగులు జోడించారు. జైశ్వాల్ (23 బంతుల్లో 43 రన్స్) ఔట్ అయిన తర్వాత వైభవ్ పూర్తి బాధ్యత తీసుకున్నాడు. బౌలర్ ఎవరన్నది చూడకుండా ఎటాకింగ్ గేమ్ ఆడాడు.

## ఆ సంకేతానికి అర్థం లేదు.. సూర్యవంశీ వెరైటీ సెలబ్రేషన్..



లక్నోతో జరిగిన మ్యాచ్‌లో దుమ్మురేపాడు. కేవలం 38 బంతుల్లో 93 రన్స్ చేశాడు. ఆ రాజస్థాన్ బ్యాటర్ ఇన్నింగ్స్‌లో పది సిక్సర్లు, ఏడు బౌండరీలు ఉన్నాయి. అయితే హాఫ్ సెంచరీ చేసిన తర్వాత వైభవ్ వెరైటీగా సెలబ్రేట్ చేసుకున్నాడు. రెండు చేతి వేళ్లను క్రాస్ చేస్తూ ఓ ఫోజ్ ఇచ్చారు. ఆ సెలబ్రేషన్‌లో వాస్తవానికి సూర్యవంశీ ఎటువంటి సంకేతాన్ని ఇస్తున్నాడో అర్థం కాలేదు. ఇక ఆ భారీ స్కోరు మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత మురళీ కార్తీక్‌తో ఆ సంకేతం గురించి మాట్లాడారు. ఆ సంకేతం వెనుక తాత్పర్యం ఏంటని మురళీ ప్రశ్నించారు. దానికి సూర్యవంశీ స్పందిస్తూ అదేం సంకేతమో తనకు తెలియదని, కానీ ప్రతి మ్యాచ్‌లోనూ కొత్తగా ఏదో ఒకరకంగా సెలబ్రేట్ చేసుకుంటానని, తన సెలబ్రేషన్‌లో ఎటువంటి అర్థం లేదని, గత మ్యాచ్‌లో కూడా భిన్నంగా తాను సెలబ్రేట్ చేసుకున్నట్లు సూర్యవంశీ చెప్పాడు. ఎప్పుడూ కొత్తగా ఏదో ఒకటి చేస్తూనే ఉంటానన్నాడు.

ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే తప్పక గెలువాల్సిన పోరులో రాజస్థాన్ రాయల్స్ సత్తాచాటింది. వైభవ్ వీరబాదుడు బ్యాటింగ్‌తో చెలరేగడంతో సొంతగడ్డపై మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో లక్నోపై ఘన విజయం సాధించింది. లీగ్‌లో ఏడో విజయంతో పంజాబ్‌ను వెనక్కునెట్టి నాలుగో స్థానానికి చేరింది. తమ చివరి మ్యాచ్‌లో గెలిస్తే ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా రాయల్స్ నేరుగా ప్లేఆఫ్స్ చేరుకోనుంది. లక్నో ఇచ్చిన 221 పరుగుల లక్ష్యాన్ని రాయల్స్ 19.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి అందుకుంది. ధ్రువ్ జురెల్ (38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 53 నాటౌట్), స్టాండిన్ కెప్టెన్ యశస్వి జైస్వాల్ (43) కూడా రాణించారు.

## సంజూ శాంసన్ - హెన్రిచ్ క్లాసెన్ మధ్య వివాదానికి ఎండ్ కార్డ్.. ఒక్క ఫొటోతో ముగింపు పలికిన లెజెండ్స్!

చెపాక్ స్టేడియంలో సంజూ శాంసన్ - హెన్రిచ్ క్లాసెన్ మధ్య హీటెడ్ మూమెంట్ గురించి అందరికీ తెలిసిందే. క్లాసెన్ అవుటైన తర్వాత సంజూ శాంసన్ అతనివైపే చూస్తూ ఉండటంతో.. క్లాసెన్ కూడా దగ్గరకు వచ్చి నోరు జారాడు. దాంతో అక్కడ కాస్త టెన్షన్ వాతావరణం మొదలైంది. అయితే, ఆ వివాదానికి సంజూ శాంసన్ ఫుల్ స్టాప్ పెట్టాడు. హెన్రిచ్ క్లాసెన్‌తో కలిసి నవ్వుతూ ఉన్న ఫొటోను పోస్ట్ చేసి మేం బాగానే ఉన్నామని చెప్పాడు.

చెన్నై సూపర్ కింగ్స్-సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఓ హీటెడ్ మూమెంట్ టీమ్స్ సినారియోనే మార్చేసింది. విజయానికి ఇరు జట్లు దగ్గరగా ఉన్న సమయంలో హెన్రిచ్ క్లాసెన్ అవుటవ్వడం.. ఆ తర్వాత సంజూ శాంసన్‌తో మాటల యుద్ధం జరగడం మనందరికీ తెలిసిందే. అయితే, ఈ ఇద్దరు లెజెండ్స్ మధ్య చోటుచేసుకున్న ఉద్రిక్తత సంఘటనకు సంజూ శాంసన్ ఎట్టకేలకు తెరదించాడు. హెన్రిచ్ క్లాసెన్‌తో జరిగిన చిన్నపాటి వాగ్వాదానికి ముగింపు పలుకుతూ సంజూ శాంసన్ సోషల్ మీడియా వేదికగా హార్ట్ టచింగ్ పోస్ట్ చేశాడు. సంజూ శాంసన్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో క్లాసెన్‌తో కలిసి నవ్వుతూ ఉన్న ఫొటోను షేర్ చేశాడు. దాంతో ఇద్దరి మధ్య చోటుచేసుకున్న చిన్నపాటి వివాదానికి ముగింపు పలికామంటూ తన పోస్ట్ ద్వారా చెప్పాడు."మైదానంలో ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. కానీ ఈ వ్యక్తిపై నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి" అంటూ సంజూ శాంసన్ హెన్రిచ్ క్లాసెన్‌ను మెన్షన్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టాడు. ఇంతటితో ఈ వివాదానికి ముగింపు పలికిందని అభిమానులు ఆనందపడ్డారు.




ఇక సంజూ శాంసన్ పోస్టుకు క్లాసెన్ కూడా స్పందించాడు. తమ ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవంటూ స్పష్టం చేశాడు. మళ్లీ మైదానంలో సంజూతో కలిసి పోరాడటానికి ఎదురు చూస్తున్నాని తెలిపాడు. "నీపై కూడా నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి మిత్రమా. నువ్వు ఆడే తీరు చూడటం నాకు ఎప్పుడూ ఇష్టమే. అలాగే ఆడుతూ ఉండు. మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవు, మేము బాగానే ఉన్నాము. మళ్లీ మైదానంలో పోటీపడేందుకు ఎదురుచూస్తున్నా" అంటూ క్లాసెన్ కూడా అదే ఫొటోని తన ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు.

సంజూ శాంసన్ - హెన్రిచ్ క్లాసెన్ ఇద్దరూ కలిసి గతంలో ఒకే జట్టు తరఫున ఆడారు. ఐపీఎల్ 2018లో ఈ ఇద్దరూ రాజస్థాన్ రాయల్స్ జట్టుకు కలిసి ఆడారు. ఆ తర్వాత క్లాసెన్ చాలా జట్లు మారుతూ చివరికి సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో తన స్థానం ఫిక్స్ చేసుకోగా.. సంజూ శాంసన్ ఐపీఎల్ 2025 వరకూ రాజస్థాన్ రాయల్స్‌తోనే కొనసాగి, ఈ ఏడాది భారీ ట్రేడ్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వచ్చాడు. ఏదైతేనేం మొత్తానికి ఈ ఇద్దరూ తమ మధ్య చోటుచేసుకున్న వివాదానికి ముగింపు పలకడం సంతోషం.

## ఆఖరి ఆరు మ్యాచ్‌లు.. నాలుగో స్థానం కోసం ఏ జట్టుకు ఎంత ఛాన్స్ ఉందంటే..?

ఈ ఐపీఎల్‌లో మూడు జట్లు ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు చేరుకున్నాయి. ఇంకొక్క స్థానం కోసం ఐదు జట్లు పోటీపడుతున్నాయి. ఈ ఐదు జట్లు ఆరు మ్యాచ్‌లు ఆడనున్నాయి. అందులో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఎక్కువగా ప్లే ఆఫ్స్ చేరుకునేందుకు అవకాశం ఉండగా.. మిగతా జట్లకు కూడా సమాన అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రాజస్థాన్ రాయల్స్ నాలుగో స్థానానికి రాగా.. పంజాబ్ కింగ్స్ తొలిసారి టాప్ 4 నుంచి కిందికి వచ్చింది.ఐపీఎల్ 2026 లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ఈ వారంలో ముగియనున్నాయి. ప్లే ఆఫ్స్ స్థానాలను నిర్ధారించేందుకు ఇక ఆరు మ్యాచ్‌లు మాత్రమే మిగిలున్నాయి. ఇప్పటికే మూడు జట్లు ప్లే ఆఫ్స్‌కి క్వాలిఫై అవ్వగా.. ఇంకొక్క స్థానం మాత్రమే మిగిలుంది. ఆ ఒక్క స్థానం కోసం ఐదు జట్లు పోటీపడుతున్నాయి. అందులో రాజస్థాన్ రాయల్స్‌కు ఎక్కువ శాతం అవకాశాలు ఉండగా.. మిగతా జట్లకి ఏ మేరకు అవకాశాలు ఉన్నాయో ఒకసారి పరిశీలిద్దాం.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 18 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉండటమే కాకుండా క్వాలిఫైయర్ 1 ఆడేందుకు కూడా ఎక్కువ అవకాశాలు కలిగి ఉంది. గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు కూడా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ఈ రెండు జట్లకూ రెండో స్థానంలో లీగ్ స్టేజ్‌ను ముగించడానికి 75 శాతం అవకాశం ఉంది.



లక్నోను ఓడించిన రాజస్థాన్ రాయల్స్ పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి ఎగబాకడమే కాకుండా ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించేందుకు అత్యధికంగా 68.8 శాతం అవకాశాలతో ఉంది. రెండో స్థానంలో సన్‌రైజర్స్, గుజరాత్‌తో కలిసి ఉండేందుకు 12.5 శాతం మాత్రమే అవకాశాలు ఉన్నాయి.పంజాబ్ కింగ్స్ తన చివరి మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించడానికి కేవలం 18.8 శాతం మాత్రమే అవకాశం ఉంది. కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కూడా ప్లే ఆఫ్స్‌కు వెళ్లేందుకు అవకాశం ఉంది. కానీ అది కేవలం 12.5 శాతం మాత్రమే. ఢిల్లీ క్యాపిటల్స్‌కు కూడా 12.5 శాతం మాత్రమే అవకాశం ఉంది. చివరగా చెన్నై సూపర్ కింగ్స్‌కి 9.4 శాతం మాత్రమే అవకాశం ఉంది.

## క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టిస్తాడు.. వైభవ్ సూర్యవంశీపై కుంబ్లే ప్రశంసలు



న్యూఢిల్లీ: టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై.. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ప్రశంసలు కురిపించారు. విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసే సత్తా వైభవ్‌కు ఉన్నట్లు చెప్పారు. సూర్యవంశీ తన బ్యాటింగ్ శైలితో ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. ఐపీఎల్‌లో ఓ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉన్నది. అయితే ఆ రికార్డును సూర్యవంశీ అధిగమిస్తాడని కుంబ్లే అభిప్రాయపడుతున్నారు. మంగళవారం లక్నోతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆరు సిక్సర్లు కొట్టాడు. దీంతో ఇప్పటి వరకు ఈ సీజన్‌లో సూర్యవంశీ 53 సిక్సర్లు బాదాడు. అయితే గతంలో క్రిస్ గేల్ ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధికంగా 59 సిక్సర్లు బాదాడు. ఇక ఆ సిక్సర్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం సూర్యవంశీకి ఉన్నట్లు కుంబ్లే పేర్కొన్నారు. ఆర్ఆర్ జట్టుకు లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడనున్నది, ఒకవేళ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే, అప్పుడు గేల్ రికార్డును కచ్చితంగా సూర్యవంశీ బ్రేక్ చేస్తాడని కుంబ్లే అన్నారు.

వైభవ్‌కు సిక్సర్లు కొట్టే సత్తా ఉందని, అతను కవర్ మీదుగా చాలా ఈజీగా సిక్సర్ కొడుతున్నాడని, దిగ్వేశ్ రాథీ బౌలింగ్‌లో పలుమార్లు ఆ షాట్ ఆడాడనని, ఆ ట్యాలెంట్‌ను పొగిడేందుకు తనకు మాటలు రావడం లేదని కుంబ్లే అన్నారు. చాలా స్పెషల్ ట్యాలెంట్ ఉందని చెప్పారు. అతని మైండ్‌సెట్ కూడా చాలా భిన్నంగా ఉందని, మాట్లాడిన ప్రతిసారీ చాలా పరిపక్వతతో మాట్లాడినట్లుగా ఉంటుందన్నారు. చిన్న వయసులోనే అతను పెద్ద స్టార్ అయిపోయాడని, కానీ చాలా ఒదిగా ఉంటున్నాడని, అంటే చాలా సుదీర్ఘమైన కెరీర్‌కు అతను సిద్ధమైనట్లు తెలుస్తోందని కుంబ్లే అభిప్రాయపడ్డారు.

## టాప్ 4 నుంచి బయటకెళ్లిన పంజాబ్ కింగ్స్.. దెబ్బకు పైకొచ్చిన రాజస్థాన్ రాయల్స్




ఐపీఎల్ 2026లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ తర్వాత ప్లే ఆఫ్స్ సినారియో ఆసక్తికరంగా మారింది. లక్నోపై విజయం సాధించిన పంజాబ్ కింగ్స్ తన పాయింట్లు మెరుగుపరుచుకుని నాలుగో స్థానానికి రాగా.. వరుసగా ఆరు ఓటములు పొందినా నాలుగో స్థానం నుంచి బయటకెళ్లని పంజాబ్.. ఈ ఒక్క మ్యాచ్‌తో కిందకి దిగజారింది. రాజస్థాన్ రాయల్స్ విజయంతో ప్లే ఆఫ్స్‌లోకి వెళ్లేందుకు తమ మార్గం సుగమమం చేసుకుంది.రాజస్థాన్ రాయల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ తర్వాత ఐపీఎల్ పాయింట్స్ టేబుల్‌లో మార్పులు వచ్చాయి. ఈ ప్రభావం పంజాబ్ కింగ్స్ మీద పడింది. వరుసగా ఆరు మ్యాచ్‌లు ఓడిపోయినప్పటికీ టాప్ 4 నుంచి బయటకెళ్లని పంజాబ్ కింగ్స్.. రాజస్థాన్ రాయల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ ఫలితం ఆధారంగా తన స్థానాలు దిగజారాల్సి వచ్చింది. ఇక రాజస్థాన్ రాయల్స్ టాప్ 4లోకి వచ్చేసింది.జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ మధ్య రసవత్తర పోరు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 220/5 పరుగులు చేయగా.. ఈ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 19.1 ఓవర్లలోనే ఛేదించి ఘన విజయం సాధించింది. వైభవ్ సూర్యవంశీ 93 పరుగులతో విజృంభించడంతో రాజస్థాన్‌కు ఈజీ విక్టరీ అందింది. ఈ విజయంతో రాజస్థాన్ రాయల్స్ నెట్ రన్‌రేట్ కూడా మెరుగుపడింది.

ఈ విజయంతో ఐదో స్థానంలో ఉన్న రాజస్థాన్ నాలుగో స్థానానికి వచ్చింది.

## "నాపై నాకే నమ్మకం పోయింది.. అలాంటి సమయంలో నన్ను నిలబెట్టింది ద్రావిడ్, విక్రమ్ రాథోర్".. విరాట్ కోహ్లి ఎమోషనల్

తన కెరీర్ అత్యంత క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు రాహుల్ ద్రావిడ్, విక్రమ్ రాథోర్ తనకు అండగా నిలిచి, ఎంతో మానసిక ధైర్యాన్ని ఇచ్చారంటూ విరాట్ కోహ్లి ఎమోషనల్ స్టేట్‌మెంట్ చేశాడు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్2లో జరిగిన ఆర్సీబీ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియన్ స్పోర్ట్స్ సమ్మిట్‌లో పాత రోజులను కోహ్లి గుర్తు చేసుకున్నాడు. ఆ సమయంలో రాహుల్ ద్రావిడ్, విక్రమ్ రాథోర్ అండగా నిలవబట్టే ఇవాళ తాను మళ్లీ క్రికెట్‌ను ఎంజాయ్ చేయగలుగుతున్నానని చెప్పాడు.

ప్రతి ఒక్కరి జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయి. సెలబ్రిటీలు, క్రికెట్ స్టార్ల గురించి అయితే చెప్పాల్సిన అవసరం లేదు. ఒత్తిడికి లోనై ఎంతో మంది క్రికెటర్లు తమ కెరీర్‌నే కోల్పోయారు.. విరాట్ కోహ్లి కి కూడా అలాంటి సిచ్యుయేషనే వచ్చింది. కానీ.. ఆ పరిస్థితులను అధిగమించి ఇప్పుడు వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. అయితే.. తనపై తనకే నమ్మకం పోయిన సమయంలో రాహుల్ ద్రావిడ్, విక్రమ్ రాథోర్ తనకు అండగా నిలిచారంటూ విరాట్ కోహ్లి ఎమోషనల్ కామెంట్స్ చేశాడు.



బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన ఆర్సీబీ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియన్ స్పోర్ట్స్ సమ్మిట్‌లో కోహ్లి తన జీవితంలో ఎదురైన కఠిన పరిస్థితులను గుర్తు చేసుకున్నాడు. 2022లో టెస్టు కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత తన కెరీర్‌లోనే దారుణ పరిస్థితులు ప్రారంభమయ్యాయన్నాడు. అదే సమయంలో టీ20 కెప్టెన్సీ నుంచి తప్పుకున్న కొద్ది కాలానికే వన్డే కెప్టెన్సీ నుంచి కూడా తప్పించడంతో అప్పట్లో బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీతో కూడా కోహ్లికి విభేదాలు వచ్చాయన్న వార్తలు అప్పట్లో వచ్చాయి.

2020 నుంచి 2022 వరకు కోహ్లి సెంచరీలు కూడా చేయలేదు. మరోవైపు హెడ్ కోచ్‌గా రవిశాస్త్రి పదవీకాలం కూడా ముగియడంతో విరాట్ కోహ్లి ఒంటరి వాడయ్యాడు. సరిగ్గా అదే సమయంలో రాహుల్ ద్రావిడ్, విక్రమ్ రాథోర్ కోహ్లికి అండగా నిలిచి, తనను కెరీర్‌లో ముందుకు నడిపించారు.

"రాహుల్ భాయ్, విక్రమ్ రాథోర్ గురించి నేను చాలా సార్లు చెప్పాను. ఇప్పటికీ వారు కలిసినప్పుడు మనస్ఫూర్తిగా థాంక్స్ చెప్తాను. ఎందుకంటే వారు నన్ను చూసుకున్న విధానం వల్ల వారి కోసమైనా ఆడాలి అనిపించింది. వారు ఎంతో శ్రద్ధగా, ఆప్యాయంగా వ్యవహరించారు. నేను అప్పటి వరకు విషయాలన్నింటినీ గుర్తు చేశారు" అని విరాట్ కోహ్లి ఎమోషనల్ అయ్యాడు."మనం సరిపోమేమో, మనం అంత గొప్ప ఆటగాళ్లం కాదేమో అన్న భావన ఎప్పుడూ ఉంటుంది. ఆ ఇంపోస్టర్ సిండ్రోమ్ ఎప్పుడూ మనలో ఉంటుంది. ఇప్పటికీ నేను నెట్స్‌లోకి వెళ్లినప్పుడు యువ ఆటగాళ్లు చూస్తున్నారనే ఆలోచన ఉంటుంది. ఒకవేళ నేను చెత్త సెషన్ ఆడితే 20 ఏళ్లుగా ఆడుతున్న ఆటగాడు ఇతనేనా? అని అనుకుంటారేమో అనిపిస్తుంది. రాహుల్ భాయ్ దాన్ని అర్థం చేసుకున్నారు. ఎందుకంటే ఆయన కూడా అత్యున్నత స్థాయిలో దాన్ని అనుభవించారు. విక్రమ్ కూడా చాలా కాలంగా క్రికెట్‌లో ఉన్నారు.

# ఆ తర్వాత డెవిల్ పుట్టింది.. గూస్‌బంప్స్ తెప్పిస్తోన్న డ్రాగన్ నయా లుక్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో నటిస్తోన్న చీ=చీవవశ్రీ మూవీ. ఈ చిత్రంలో సప్తసాగరాలు దాటి ఫేం రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తారక్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ విడుదల చేసిన గ్లింప్స్ ఇప్పటికే నెట్టింట హైప్ క్రియేట్ చేస్తోంది. తారక్ అభిమానులకు పుట్టినరోజు డబుల్ బొనాంజా ట్రీట్ ఇస్తూ మరో పోస్టర్ విడుదల చేశాడు.స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో బూట్‌కట్ ట్రౌజర్స్ వేసుకున్న జూనియర్ ఎన్టీఆర్ చేతిలో పదునైనా ఆయుధాన్ని పట్టుకోగా.. చుట్టూ మంటలు, పొగను చూడొచ్చు. మోకాళ్లపై కూర్చొని యాక్షన్ ప్యాక్‌డ్ లుక్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తున్నాడు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీకి చెందిన 'అసాసిన్-ఇన్-చీఫ్' (ప్రధాన హంతకుడు/షార్ప్ షూటర్) గా కనిపించబోతున్నాడు.ఆ తర్వాత, డెవిల్



పుట్టింది.. మా లూగర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు.. సినిమా వేడుకను అందించేందుకు డ్రాగన్ జూన్ 11, 2027న హద్దులు దాటబోతుంది. . అంటూ షేర్ చేసిన నయా లుక్ నెట్టింట సెగలు పుట్టిస్తోంది.

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్ కో ప్రొడ్యూస్ చేస్తోంది. కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఫోటోగ్రాఫర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సల్మాన్ ఖాన్





ముంబై: బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సహనాన్ని కోల్పోయారు. ఫోటోగ్రాఫర్లపై ఆయన తీవ్ర ఆగ్రహన్ని వ్యక్తం చేశారు. అరవై ఏళ్లు వచ్చాయని, కానీ తాను పోరాటం చేయడం మరవలేదన్నారు. మంగళవారం రాత్రి సల్మాన్ ఖాన్ హిందూజా ఆస్పత్రికి వెళ్లారు. అయితే ఆ సమయంలో కొందరు ఫోటోగ్రాఫర్లు ఆయన్ను వెంబడించారు. భాయ్ భాయ్ అంటూ ఫాలో అయ్యారు. ఆస్పత్రి నుంచి బయటకు వస్తున్న సమయంలోనూ అతని కోసం ఎదురు చూశారు. దీంతో సల్మాన్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. సల్మాన్ ఓ దశలో తన కారు నుంచి బయటకు వచ్చిన ఫోటోగ్రాఫర్లకు వార్నింగ్ ఇచ్చారు. దీంతో వాళ్లు సారీ చెప్పినట్లు తెలిసింది. ఈ ఘటనకు చెందిన వీడియోలు కూడా వైరల్ అయ్యాయి.

అయితే హిందూజా ఆస్పత్రిలో ఎవర్నీ కలిసేందుకు సల్మాన్ వెళ్లారన్నది తెలియదు. కానీ ఇవాళ ఉదయం సల్మాన్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వరుసగా పోస్టులు పెట్టారు. తన ప్రైవసీలోకి దూసుకొస్తున్న ఫోటోగ్రాఫర్లను తప్పుపట్టారు. తాను బాధలో ఉన్నప్పుడు ఆస్పత్రి వద్ద ప్రెస్ ఆ సందర్భాన్ని ఎంజాయ్ చేస్తున్నట్లు గమనిస్తే తాను సహించబోనన్నారు. మీడియా మిత్రులకు గతంలో అండగా నిలిచానని, వారి కేర్ తీసుకున్నానని, వాళ్లకు కావాల్సిన తిండి దొరికేలా చేశానన్నారు. కానీ తన నష్టాల నుంచి ప్రెస్ డబ్బులు సంపాదించాలని చూస్తే తానేమీ మౌనంగా ఉండబోనన్నారు.

వ్యక్తిగత అంశాల్లో జోక్యం చేసుకుంటే వంద సినిమాలనైనా తగలబెడుతానని సల్మాన్ అన్నారు. తనకు 60 ఏళ్లు వచ్చాయని, కానీ తానేమీ పోరాటం చేయడం మరవలేదన్నారు. తాజాగా మాతృభూమి చిత్రంలో సల్మాన్ నటిస్తున్నారు. అపూర్వ లఖియా దాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. 2020లో జరిగిన గల్వాన్ ఘర్షణ ఆధారంగా ఆ ఫిల్మ్‌ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే.

# విడుదలైన 12 రోజులకే ఓటీటీలోకి.. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేస్తున్న లావణ్య త్రిపాఠి 'సతీ లీలావతి'!

మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా, 'భీమిలి కబడ్డీ జట్టు', 'హమీ' వంటి చిత్రాల ఫేమ్ డైరెక్టర్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో, థియేట్రికల్ రన్ చాలా త్వరగానే ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఎవరూ ఊహించని విధంగా కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఈ సినిమాను ఓటీటీ వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్‌లోకి తీసుకువచ్చింది. మెగా ఫ్యామిలీకి చెందిన ఒక నటి నటించిన సినిమా ఇంత తక్కువ సమయంలో ఓటీటీ బాట పట్టడం టాలీవుడ్‌లో ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు 'సన్ నెక్ట్స్' పాటు జియో హాట్‌స్టార్‌లు ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా, నేటి





(మే 20) నుంచే తెలుగుతో పాటు తమిళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే కథలో లీలావతి (లావణ్య త్రిపాఠి) ఒక స్టార్ డైరెక్టర్. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల గొడవల వల్ల కొన్ని మానసిక భయాలతో పెరుగుతున్న ఆమెకు సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) అండగా నిలబడి ఆ భయాల నుండి బయటపడేస్తాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటారు. అయితే పెళ్లైన మూడేళ్ల తర్వాత, తాను వేరే అమ్మాయి (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో ఉన్నానని, తనకు విడాకులు కావాలని రామ్ సేతు భార్యను కోరతాడు. దీంతో షాక్‌కు గురైన లీలావతి భర్తను ఇంట్లోనే బంధిస్తుంది. ఆ తర్వాత వారి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి, అసలు సేతు బ్యాక్‌గ్రౌండ్ ఏంటి, చివరికి ఈ జంట ఎలా ఒకటయ్యారు అనేదే ఈ సినిమా ముఖ్య కథాంశం. వివాహ బంధంలో ఉండే లోపాలను, సమస్యలను కామెడీ టచ్‌తో చూపించిన ఈ చిత్రం థియేటర్లలో మిస్ అయిన హోమ్ ఆడియన్స్‌కు ఓటీటీలో మంచి వినోదాన్ని అందిస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు.ఈ చిత్రంలో నరేశ్ వికె, మడోన్నా సెబాస్టియన్, వీటీవీ గణేశ్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్ వంటి ప్రముఖ నటీనటులు ఇతర కీలక పాత్రల్లో నటించగా, మెలోడీ బ్రహ్మ మిక్కీ జే మేయర్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై ఎం. నాగ మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మించారు.

# డ్రైవింగ్ సీట్లో దళపతి.. మెడికల్ సర్వీస్ జీప్‌ను టెస్ట్ డ్రైవ్ చేసిన సీఎం విజయ్!

తమిళనాడు నూతన ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం అధినేత 'దళపతి' విజయ్ మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. ఇటీవలే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న ఆయన.. తాజాగా ప్రభుత్వానికి సంబంధించిన ఒక కొత్త మెడికల్ సర్వీస్ జీప్‌ను స్వయంగా టెస్ట్ డ్రైవ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ అత్యాధునిక అత్యవసర వాహనాన్ని స్వయంగా ఆయనే నడిపి, దాని పనితీరును పరిశీలించారు.
ఈ టెస్ట్ డ్రైవ్‌కు సంబంధించిన విజువల్స్



మరియు వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా హల్చల్ చేస్తున్నాయి. సాధారణంగా ముఖ్యమంత్రులు ఇలాంటి వాహనాలను జెండా ఊపి ప్రారంభించడం చూస్తుంటాం, కానీ విజయ్ మాత్రం ప్రోటోకాల్ పక్కనబెట్టి స్వయంగా డ్రైవింగ్ సీట్లో కూర్చుని స్టీరింగ్ తిప్పడం అభిమానులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. బ్లాక్ కలర్ సూట్‌లో పవర్‌ఫుల్‌గా కనిపిస్తూ ఆయన జీప్ నడిపిన తీరు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.తమిళనాడు వ్యాప్తంగా ముఖ్యంగా గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సేవలను వేగంగా చేరవేయడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక వాహనాలను రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. సీఎం విజయ్ స్వయంగా ఈ జీప్‌ను డ్రైవ్ చేసి అందులోని సౌకర్యాలను, కంఫర్ట్‌ను స్వయంగా చెక్ చేయడం ప్రశంసలు కురిపిస్తున్నారు.

# చిక్కుల్లో 'ధురంధర్ 2'.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' చుట్టూ ఇప్పుడు చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలను, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ ఢిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేం. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్



న్యాయస్థానం ఆదేశించింది.రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్యధర్ కాంబినేషన్‌లో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ధురంధర్ 2' గత మార్చి నెలలో విడుదలై సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, భారతీయ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇండియాలో ఈ సినిమా జూన్ 4 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

# లూగర్' అంటే ఏంటో తెలుసా.. ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ 'డ్రాగన్' గ్లింప్స్ వెనుక క్రేజీ స్టోరీ!

అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'డ్రాగన్' ఫస్ట్ గ్లింప్స్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా విడుదలై సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గతంలో 'చీ=-చీవవశ్రీ'గా పిలవబడిన ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. అయితే ఈ గ్లింప్స్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన ప్రధాన అంశం ఎంటంటే.. ఎన్టీఆర్ క్యారెక్టర్ పేరు 'లూగర్' ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో హీరోల పేర్లను చాలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తాడన్న సంగతి తెలిసిందే. కేజీఎఫ్ లో 'రాకీ', సలార్ లో 'దేవా' అలాగే ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రకు 'లూగర్' అనే వెరైటీ పేరు పెట్టడం వెనుక ఒక బలమైన కారణం ఉన్నట్లు తెలుస్తుంది.ఈ విషయంపై చిత్రబృందం స్పందిం చకపోగా.. 'లూగర్' అనే పదానికి గూగుల్, వీకిపిడియాలో ఒక అర్థం కనిపిస్తుంది. అది ఏంటి అనేది చూసుకుంటే. 'లూగర్' అనేది ఒక క్లాసిక్ జర్మన్ పిస్టల్ (తుపాకీ) పేరు అని తెలుస్తుంది. వరల్డ్ వార్ సమయంలో జర్మనీ సైన్యం ఉపయోగించిన ఈ





లూగర్ పిస్టల్.. అత్యంత ఖచ్చితమైన లక్ష్యానికి, ప్రాణాంతకమైన వేగానికి, క్రూరత్వానికి మారుపేరని సమాచారం. సినిమాలో ఎన్టీఆర్ పాత్ర కేవలం ఒక సాధారణ మనిషిలా కాకుండా, ఒక లోడెడ్ గన్‌లా.. శత్రువులను వేటాడే ఒక ప్రాణాంతక ఆయుధంలా ఉండబోతోంది. అందుకే ప్రశాంత్ నీల్ ఈ పేరును ఎంచుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ 'ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ'కి చెందిన 'అసాసిన్-ఇన్-చీఫ్' (ప్రధాన హంతకుడు/షార్ప్ షూటర్) గా కనిపిస్తున్నారు. 1967 కాలానికి చెందిన అంతర్జాతీయ ఓపియం (నల్లమందు) వ్యాపారం, స్మగ్లింగ్ మాఫియా నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతోంది. బ్రిటిష్ వారు భారతదేశాన్ని విడిచి వెళ్ళిన తర్వాత ఓపియం వ్యాపారం 'ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ', 'గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ'లుగా విడిపోతుంది. ఈ క్రమంలో జరిగే రక్తపాతం, మాఫియా యుద్ధాల చుట్టూ కథ తిరుగుతుంది.

# అఫిషీయల్.. బాలయ్య సినిమాలో మంచు మనోజ్!

'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో నటుడు మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్న దర్శకుడు, మనోజ్ పోషించబోయే పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, థియేటర్లలో ఆ మ్యాజిక్‌ను ప్రేక్షకులు ఎప్పుడు చూస్తారా అని తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఈ సినిమాలో మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. గతంలో 'ఊ..కొడతారా ఉలిక్కిపడతారా' చిత్రంలో కలిసి నటించిన బాలకృష్ణ, మంచు మనోజ్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ భారీ బడ్జెట్ మూవీలో






బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. ఇందులో బాలయ్య సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జైసింహా' వంటి ఘనవిజయాల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న నాలుగో చిత్రం ఇది కావడంతో ఈ జంట మరోసారి బాక్సాఫీస్ వద్ద మేజిక్ రిపీట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా..
వృద్ధి సినిమాస్
ఈ సినిమాను నిర్మిస్తుంది.

# తారక్ బర్త్‌డే జోష్.. సోషల్ మీడియాను షేక్ చేస్తున్న స్పెషల్ మ్యాషప్!

గ్లోబల్ స్టార్, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న నందమూరి అభిమానుల హంగామా నెక్ట్స్ లెవెల్‌కు చేరుకుంది. తారక్ బర్త్‌డేను పురస్కరించుకుని చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు సరికొత్త సర్ప్రైజ్‌లతో అభిమానుల్లో మరింత జోష్ నింపుతున్నాయి. ఇందులో భాగంగా టాలీవుడ్ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 'గీతా ఆర్ట్స్' మరియు ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజింగ్ సంస్థ 'శ్రేయాస్ మీడియా' ఎన్టీఆర్ కెరీర్‌లోని బెస్ట్ మూమెంట్స్‌తో రూపొందించిన పవర్‌ఫుల్ బర్త్‌డే మ్యాషప్ వీడియోలను విడుదల చేశాయి.ముందుగా శ్రేయాస్ మీడియా విడుదల చేసిన 'ఘిఅ శీట ఘింంవం చీ=





దీఅతీష్ట్రఖుఎ రాజూవఘెఖుశ్రీ ఘింష్ట్రబజూ' వీడియో యూట్యూబ్‌లో దుమ్మురేపుతోంది. ఎన్టీఆర్ సినీ ప్రస్థానంలోని ఐకానిక్ మాస్ సీన్స్, ఆయన పలికిన పవర్‌ఫుల్ డైలాగ్స్, వెండితెరపై ఆయన వేసిన మైండ్ బ్లోయింగ్ స్టెప్పులను కలగలిపి ఈ మ్యాషప్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్‌లో వస్తున్న హై-వోల్టేజ్ మ్యూజిక్ తారక్ ఎలివేషన్ సీన్స్‌కు పీక్స్ అనిపించేలా ఉంది. 'హ్యాపీ బర్త్‌డే ఎన్టీఆర్' అంటూ శ్రేయాస్ మీడియా లీడ్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.మరోవైపు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ సైతం నందమూరి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చింది. అంటూ గీతా ఆర్ట్స్ అధికారికంగా వదిలిన స్పెషల్ మ్యాషప్ వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఎన్టీఆర్ నటనలోని నవరసాలను, ఆయనకున్న అసాధారణమైన క్రేజ్‌ను ఎలివేట్ చేస్తూ ఈ వీడియోను కట్ చేశారు. నటనలో తారక్‌ను కొట్టేవాడే లేడనే రేంజ్‌లో ఉన్న విజువల్స్ మరియు గీతా ఆర్ట్స్ పంపిన పుట్టినరోజు
శుభాకాంక్షలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567